ప్రజాశక్తి
ఆదివారం 10 ఆగస్టు, 2025
5
శ్రీకాకుళం




## 14న గ్రామీణ క్రీడా పోటీలు

### డిఎస్‌డిఒ శ్రీధర్

**శ్రీకాకుళం సిటీ :** శ్రీకాకుళం జిల్లా ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న ఉత్సవాల్లో భాగంగా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన జిల్లాస్థాయి ప్రాచీన, గ్రామీణ క్రీడాల పోటీలు ఈ నెల 14న ఉదయం 9 గంటలకు కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రకటించిన నియోజకవర్గ, జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు బదులుగా ఈసారి ప్రాచీన, గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామన్నారు. కర్రసాము పురుషులు, మహిళలు, సంగిడీలు పురుషులు, ముద్దార్ పురుషులు, పిల్లిమొగ్గలు పురుషులు ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 11న ఉదయం 9 గంటలకు కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణం వద్ద హాజరు కావాలన్నారు.

# ఉచిత బస్సుకు సవాళ్లు

- ఈ నెల 15న స్త్రీ శక్తి పథకం ప్రారంభం
- జిల్లాలో నాలుగు ఆర్‌టిసి డిపోలు
- మొత్తం 325 బస్సులు
- మహిళల ప్రయాణానికి అవకాశం ఉన్న బస్సులు 239




**టిడిపి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ప్రధాన హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. పాలన ప్రారంభమై ఏడాది దాటిన తర్వాత ఈ పథకం అమలుకు కసరత్తు చేస్తుంది. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం అవకాశం కల్పించాలని నిర్ణయించింది. స్త్రీ శక్తి అంటూ పథకానికి నామకరణం చేసింది. ప్రస్తుతం ఉన్న బస్సులు, పరిస్థితి పరిశీలిస్తే అమల్లో అనేక సవాళ్లు ఎదు ర్కోక తప్పదని నిపుణులు భావిస్తున్నారు.**

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళంలో నగరంలో రెండు, పలాసలో ఒకటి, టెక్కలిలో ఒకటి ఆర్‌టిసి డిపోలో ఉన్నాయి. మొత్తం బస్సులు 325 ఉండగా, ఇందులో ఎసి, నాన్ స్టాప్ వంటి బస్సులు మినహాయించి 239 బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ప్రభుత్వ నిబంధనలను మేరకు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారు. జిల్లాకు సంబంధించి ప్రధానంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులపై మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తారు. రాష్ట్రం మొత్తం అవకాశం కల్పిస్తున్నా... జిల్లాలోనే ఎక్కువగా మహిళలు ప్రయాణించే అవకాశం ఉంది. ప్రస్తుతం పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిపై ప్రయాణించే ఉదయం బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది. విద్యార్థులు ఫుట్‌పాత్‌లపై వేలాడుతూ ప్రయాణం చేస్తున్నారు. తగిన సంఖ్యలో బస్సు లేవు. ఎక్కువగా ప్రయాణికులు ఆటోలు, క్యాబ్‌లపై ప్రయాణానికి ఆధారపడుతున్నారు. ఉచితం కావడంతో దాదాపుగా మహిళలు బస్సుల కోసం ఎదురు చూడవచ్చు. ఉదయం 10 లోపు, సాయంత్రం నాలుగు తర్వాత మహిళల రద్దీ ఎక్కువగా ఉంటుంది. బస్సులు అరకొరగా ఉన్న నేపథ్యంలో సమస్యగా మారవచ్చు. ఆమదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం అంటి ప్రాంతాల నుంచి ఎక్కువ మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత ప్రయాణానికి సరిపడే బస్సుల సంఖ్య ఉండాలి. జిల్లాలో కనీసం 50 వరకు అదనంగా బస్సులు అవసరం. భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తుంది. పథకం అమలుకు చాలా సమయం తీసుకున్న ప్రభుత్వం ఈ మేరకు ఏర్పాటు చేయలేకపోయింది.

జిల్లాలో ఆర్‌టిసి బస్సులు రోజుకు 1.20 లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేస్తున్నాయి. 83 వేల మంది ప్రయాణిస్తున్నారు. మహిళలు 30 వేల వరకు ఉన్నట్లు అంచనా. ఉచిత బస్సు అమలు కావడంతో 40 వేలు దాటి మహిళల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మహిళల సంఖ్యకు తగ్గ బస్సులు లేకపోవడం ప్రధాన సమస్య.

ప్రస్తుతం డ్రైవర్లకు, కండక్టర్లకు సెక్షన్ ఇస్తున్నారు. మహిళలకు జీరో టిక్కెట్ ఇస్తారు. ఆధార్, ఓటు గుర్తింపు కార్డు, రేషన్ కార్డుల్లో ఒకటి చూపించాల్సి ఉంటుంది. జీరో టిక్కెట్‌కు ప్రభుత్వం రీయంబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ఇది జాప్యమైతే ఆర్‌టిసి సంస్థ దివాలా తీస్తుంది. మరోపక్క ఆటో కార్మికులు, టాటా ఏస్, మ్యాజిక్ వంటి ఇతర వాహనాలు నడుపుతూ జీవిస్తున్న వారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉపాధి కోల్పోయే అకాశం ఉంది. వీరిని ఎలా ఆదుకుంటారన్నది ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

ఉచిత బస్సు ప్రయాణానికి కావలసిన బస్సులు, ఆక్యుపెన్సితో సంబంధం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు నడపటం, విద్యార్థుల ట్రాన్స్‌పోర్టుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం కీలకం. ఉచిత బస్సులు నడపటం ప్రారంభించాక ఆర్‌టిసి సంస్థకు కొన్ని సమస్యలు ఎదురవుతాయి. సమస్యలు ఎలా పరిష్కరిస్తారో ఎదురు చూడవలసి ఉంది.

### పక్కాగా అమలు చేయాలి



ఉచిత బస్సు ప్రయాణం కూటమి ప్రభుత్వం అమల్లోకి వచ్చిన 15 నెలల తర్వాత అమలు చేస్తుం ది. మహిళా ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవు. ముందుగా బస్సులు ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ముందస్తు ఏర్పాట్లు లేకుండా అధికారులను తప్పుపడితే ప్రయోజనం ఉండదు.

**- కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు**

### ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేస్తాం



ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ట్రైన్ రన్‌లు కూడా నిర్వహిస్తున్నాం. డ్రైవర్లకు, కండక్టర్లకు శిక్షణ ఇస్తున్నాం. వేగంగా టికెట్లు కొట్టడం, మహిళా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవటం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

**- అమర నరసింహుడు, జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి**



పాతపట్నం : పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

# ఆదివాసీల సమగ్ర అభ్యున్నతికి కృషి

### వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- పాతపట్నం

ప్రభుత్వం ఆదివాసీల సమగ్ర అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పాతపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల జీవన విధానం మార్చేందుకు, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు కల్పించేందుకు 1983లో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ఐటిడిఎలను స్థాపించినట్లు గుర్తుచేశారు. ఏడాదిలోనే వెయ్యి వెయ్యి కోట్లు వెచ్చించి గిరిజన గ్రామాల ప్రజలు రాకపోకల సౌకర్యం కల్పించే విధంగా రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తద్వారా మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మెరుగుపడి జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. విద్యుత్ భారం పడకుండా బాబు జగజీవన్ రామ్ పథకం కింద 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని మెళియాపుట్టిలో ఎంఎస్ఎం ఈ పార్కు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి వారిలో శిక్షణ అందించి వృత్తి నైపుణ్యం పెంపొందించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రూ .4 కోట్లు ఖర్చు చేసి నెట్‌వర్క్ లేని గిరిజన ప్రాంతాల ప్రజలకు సాంకేతికత అందుబాటులో తెచ్చేందుకు బిఎస్ఎన్ఎల్ ద్వారా సెల్ టవర్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ నుండి అయినా టికెట్ లేకుండా ఐదు రకాల బస్సుల్లో ప్రయాణించేలా స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ఈ 15న ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత దాహార్తిని తీర్చేందుకు రూ.230 కోట్లతో హిరమండలం రిజర్వాయరు నుంచి ఇంటింటికీ శుద్ధ జలాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి గ్రామాలు అభివృద్ధి సాధించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతేడాది గిరిజన ప్రాంతాల్లో గిరిజన అభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఇప్పటికే 163 రహదారులు లేని గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పిఎం జన్మన్ కింద నాలుగు వసతిగృహాలు ఒక వంద పడకలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్ ఎం.అన్నదొర, డిసిసిబి చైర్మన్ సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, ఆదివాసీ సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న స్టాల్స్ ప్రదర్శన

ప్రపంచ దినోత్సవం పురస్కరించుకుని ఐటిడిఎ పరిధిలోని వైద్య ఆరోగ్య శిబిరం, గిరిజన సహకార సంస్థ, వ్యవసాయ శాఖ, వన్ దన్ వికాస కేంద్రం, స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఉద్యానవనశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసేందుకు స్వచ్ఛంగా ముందుకు వచ్చిన యువకులను మంత్రి అభినందించారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం గిరిజన సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతలను ఉర్రూతలూగించాయి.

# సమగ్ర శిక్షలో మితిమీరిన రాజకీయ జోక్యం

- ఎమ్మెల్యే సిఫార్సుల ఆధారంగా బదిలీలు
- పొందూరు, కంచిలి, గార కెజిబివి ప్రిన్సిపాళ్లు రిలీవ్




సమగ్ర శిక్ష అభియాన్‌కార్యాలయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యాన రాజకీయ జోక్యం పెరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేల పెత్తనం కొసాగుతుంది. అక్రమ పద్ధతిలో బదిలీలు చేస్తున్నారు. ఎమ్మెల్యే సిఫార్సుల ఆధారంగా ఆఘమేఘాలపై శనివారం బదిలీ ఉత్తర్వులు అమలు చేశారు. పొందూరు నుంచి కంచిలికి ఆర్.సౌమ్యను, కంచిలి నుంచి గారకు బి.రజనీకుమారిని, గార నుంచి పొందూరు ఎస్.లలిత కుమారిని బదిలీ చేశారు. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ పారదర్శికంగా నిర్వహించాలి. ప్రవేశాల్లో ఎమ్మెల్యేల సిఫార్సులు అమలు చేయకపోవటం, నిజాయితీగా సంస్థలు నడపటం చేస్తున్న వీరిపై అధికారులు వేటు వేయటం విమర్శలకు తోవిస్తుంది. రాజకీయ నాయకులకు భజన చేయటం, వారు చెప్పిన వారికి అక్రమ పద్ధతుల్లో సీట్లు ఇవ్వటం వంటివి చేస్తే సమస్యలు ఉండవు. గార కెజిబివిలో పనిచేస్తున్న ఎస్.లలితకుమారికి శాలిహుండం సర్పంచ్ కొంక్యాన ఆదినారారణ మహిళ అని చూడకుండా దారుణంగా తిట్టారు. పత్రికలో రాయలేని విధంగా బూతులు తిట్టాడు, ప్రినిపాల్ తప్పు కూడా లేదు. పాఠశాలలో భవనాలు నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణ మెటీరియల్ పాఠశాల ముందు వేశారు. విద్యార్థులకు, సిబ్బంది రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఒక పక్కన ఈ మెటీరియల్ వేయవచ్చుగా అంది. దీన్ని నేరంగా భావించిన నాయకుడు కక్ష సాధించారు. మహిళలపై దారుణంగా తిట్టిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేయవల్సిన అధికారులు బాధితురాలను బదిలీ చేశారు. కాల్ రికార్డింగ్ ఆధారం ఉన్నా అధికారులు రాజకీయ నాయకులకు మద్దత్‌గా నిలటంలో మహిళా లోకం తీవ్రంగా తప్పుపడుతుంది. పొందూరు కెజిబివిలో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. వాస్తవంగా ఇది విరుద్ధం. ప్రవేశాలు నిబంధనలు మేరకు నిర్వహించటం, రాజకీయ సిఫార్సులు పాటించకపోవం ఆమె చేసిన తప్పుగా చిత్రీకరించారు. ఎమ్మెల్యేకు వంతు పాడారు అధికారులు. కంచలిలో సైతం ఎమ్మెల్యే సిపార్సులకు ప్రవేశాలు కల్పించకపోవటం ప్రిన్సిపాల్ తప్పు. విద్యా సంస్థలను రాజకీయాలకతీతంగా నిర్వహించడం ఈ ముగ్గురు ప్రిన్సిపాళ్లు తప్పుగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవటం విమర్శలకు తోవిస్తుంది. వాస్తవంగా ఆరోపణలు వచ్చేటప్పుడు విచారణ కమిటీ వేయాలి. కమిటీ నివేధిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ఏకపక్షంగా చర్యలు తీసుకోవటం, అధికారులు రాజకీయ నాయకులకు మద్దత్‌నివ్వటం వంటి విమర్శలకు తోవనిస్తున్నాయి. జిల్లాలో 25 కెజిబివిలు ఉన్నాయి. భవిష్యత్‌లో ప్రిన్సిపాళ్లు నిజాయితీగా పనిచేయాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి.

### విచారించి బదిలీలు చేశాం



మూడు కెజిబివిల్లో ప్రవేశాలు నిబంధనలు మేరకు జరగ లేదు. అందుకే బదిలీలు చేశాం. ఎవరినీ అక్రమ పద్ధతిలో బదిలీ చేయలేదు. బదిలీల్లో రాజకీయ జోక్యం లేదు. ఎప్పుడో జరిగిన పాత అంశాలు ఆధారంగా ప్రస్తుతం ఫిర్యాలు చేస్తున్నారు.

**- ఎస్.శశిభూషణ, సమగ్ర శిక్ష ఎపిసి**

# అక్రమ బదిలీలు రద్దు చేయాలి



మాట్లాడున్న కాంతారావు

**శ్రీకాకుళం సిటీ:** కెజిబివి ప్రిన్సిపాళ్ల అక్రమ బదిలీలను రద్దు చేయాలని, రాజకీయ జోక్యాన్ని నియంత్రించాలని సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర చైర్మన్ బి.కాంతారావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని కంచిలి, గార, పొందూరు కెజిబివి ప్రిన్సిపాళ్లపై ఎలాంటి విచారణ చేపట్టకుండా కేవలం స్థానిక ఎమ్మెల్యేల లేఖల ఆధారంగా బదిలీ చేయడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రిన్సిపాళ్ల బదిలీకి రాష్ట్ర కార్యాలయం అనుమతి తప్పనిసరి అనే నిబంధనను ఉల్లంఘించారని అన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులపై స్థానిక రాజకీయ నాయకులు ఇష్టానుసారంగా దూషించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం అన్యాయంగా అన్నారు. వేధింపులపై ఫిర్యాదు చేయడం మాత్రమే కాకుండా, ఆ వేధింపులకు సంబంధించిన ఫోన్ ఆడియో రికార్డింగ్స్‌ను కూడా ఎపిసికి అందజేసినా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం ఆందోళనకరమన్నారు. ఫిర్యాదు చేసిన మహిళా ప్రిన్సిపాల్‌పైనే చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా చెప్పారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు అధికారి రాజకీయ ఆశీస్సుల కోసం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని అన్నారు. తక్షణమే ముగ్గురు ప్రిన్సిపాళ్ల బదిలీలు రద్దు చేయాలని, లేకుంటే ఈ నెల 11న కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పంద్రాగస్టు ఆటల్లేవ్...

**టెక్కలి:** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బోసిపోనున్నాయి. ఏటా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించే ఆటలు ఈ ఏడాది లేనట్లే. దీనివల్ల దినోత్సవ వేడుకలు చప్పగా సాగనున్నాయి. ఏటా మొదటి వారంలోగా ఎఫ్ఎ పరీక్షలు పూర్తి కావడంతో దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆటలు పోటీలు నిర్వహించేవారు. ఈ పోటీలు వల్ల కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆరంభమైన మొదటి కొత్త రోజులు కావడంతో విద్యార్థులకు ఆట విడుపుగా ఉండేది. ఈ నెల 8,9,10 తేదీలు సెలవులు, 11 నుంచి 14 వరకు ఎఫ్ఎ పరీక్షలు నిర్వహించనున్నారు. దీంతో విద్యార్థులకు పంద్రాగస్టు ఆటలకు అవకాశం లేకుండాపోతుంది.

# ఉపాధిని దెబ్బ తీయొద్దు

### మెడకు ఉరి తాళ్లు బిగించుకుని హమాలీలు నిరసన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోకు భూములిచ్చిన దళిత కార్మికుల పొట్టకొట్టవద్దని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో మరో మద్యం డిపో ఏర్పాటుకు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల ఉపాధి కాపాడాలని కోరుతూ 11 రోజులుగా ఆందోళన చేస్తున్న హమాలీలు శనివారం మెడకు ఉరి తాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. దళితులు కార్మికులుగా, హమాలీలుగా 80 మంది లోడింగ్, అన్ లోడింగ్ పనులు పనిచేస్తూ రోజు వారీ వచ్చే ఆదాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఒక డిపోగా కొనసాగించారని, ఇప్పుడు మండలాలు తగ్గినా రెండుగా విడదీయడం ఏమిటని ప్రశ్నించారు. వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తికి, పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానిపై దృష్టిపెట్కఉండా ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలి మండలం తిర్లంగిలో అదనంగా మరో మద్యం డిపో ఏర్పాటుకు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో హమాలీల యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.బంగార్రాజు, నాయకులు టి.రామారావు, ఎన్.సురేష్, ఎన్.రమణ, బోనెల రాము, పి.రామారావు, ఎల్.సీతారాం, ముద్దాడ రాజు, కె.వి.రమణ, ఎస్.శ్రీను పాల్గొన్నారు.



మెడకు ఉరి తాళ్లు బిగించుకుని నిరసన తెలుపుతున్న హమాలీలు

# నిలదీయకుండా ఉండేందుకేనా నిషేధం



ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని టిడిపి కూటమి ప్రభుత్వానికి ఇప్పుడు జ్ఞానోదయమైనట్లుగా కనిపిస్తోంది. పాఠశాలల్లోకి తల్లిదండ్రులు, ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) సభ్యులు మినహా ఇతరులెవరూ రాకూదంటూ ప్రభుత్వం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. రాజకీయపరమైన గుర్తులు ఉండకూడదని, ఎటువంటి ఫిర్యాదులైనా పరిపాలనా విభాగంలోనే ఇవ్వాలన్న మరో అంశాన్నీ అందులో పొందుపరిచారు. పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించడం మంచిదే. మరి గతేడాది ఆగస్టులో నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికల సమయంలో ఈ బుద్ధి ఏమైందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో 2,644 స్కూళ్లకు గాను ఎన్నికలు నిర్వహించిన 2,638 స్కూళ్ల కమిటీల్లో 90 శాతం మేర కూటమి పార్టీలకు చెందిన సానుభూతిపరులే చోటు దక్కించుకున్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పోటీ పడి మరీ స్కూల్ కమిటీల్లో స్థానం సంపాధించుకున్నాయి. ఇతర రాజకీయపార్టీలకు చెందిన సానుభూతిపరులను దరిదాపుల్లోకి రానివ్వని పరిస్థితి మనం చూశాం. కల్లాకపటం ఎరుగని చిన్నారుల మధ్యే చైర్మన్ పదవుల కోసం తోపులాటలకు సైతం దిగి రాజకీయ కలుషిత చేసిన ఘటనలను గతంలో అనేకం నమోదయ్యాయి. ఇప్పుడు ఆంక్షలు విధిస్తూ నిర్ణయం తీసుకోవడం వెనుక కూటమి ప్రభుత్వం వ్యూహం వేరేగా ఉందనే చర్చ విస్తృతంగా సాగుతోంది.

వైసిపి ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో వందల కోట్ల పనులు జరిగేవి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంగా వాటిని ఉన్నపళంగా ఆపేసింది. మన బడి-భవిష్యత్ పేరుతో కొద్ది రోజుల్లో స్కూళ్ల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. గతంలో మాదిరిగానే వీటిని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలే చేపట్టే అవకాశం ఉంది. కూటమి నాయకులు ప్రధానంగా టిడిపి కార్యకర్తలే కాంట్రాక్టర్లుగా వ్యవహరించనున్నారనేది ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. వారు పనులు ఎలా చేపట్టినా? నాసిరకంగా ఉన్నా అడిగే వారుండకూడదని ప్రభుత్వం అనుకుంటున్నట్లుగా ఉంది. బడుల్లో నిర్మాణాలు, శ్లాబ్ రిపేర్లు, మరుగుదొడ్ల నిర్మాణం, కిటికీలు, తలుపులు ఏర్పాటు వంటి విషయంలో నాసిరకంగా పనులు జరుగుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు గుర్తించినా వారే అడిగే సాహసం ఎలాగో చేయలేరు. విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలే నిలదీసే అవకాశం ఉంది. దీంతో వారినీ రాకుండా చేసేస్తే ఒక పనైపోతుందని భావించిన ప్రభుత్వం సర్క్యులర్ తీసుకొచ్చిందన్న చర్చ నడుస్తోంది.

స్కూళను రాజకీయాలకు దూరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్తున్న ప్రభుత్వం మరి స్కూళ్ల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, ఇతర సభ్యులందరికీ పాలక పక్షానికి చెందిన ఏదో ఒక రాజకీయ పార్టీ నేపథ్యం ఉండనే ఉంది. ఎన్నికైన వారంతా టిడిపి, జనసేన, బిజెపికి చెందిన పార్టీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారే. స్కూల్ కమిటీలకు ఎన్నికయినందున వారిని పార్టీ పరంగా జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వం చెప్పొచ్చు కదా. గ్రామంలో ప్రభుత్వం కార్యక్రమం నుంచి పార్టీ పరమైన సమావేశాల వరకు వారే దర్శనమిస్తున్నారు. ఇతర రాజకీయ పార్టీలు, ఆ నాయకులపై రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. వీరిలో కొంత మంది కూటమి నాయకులు, కార్యకర్తలు రాజకీయ జెండాలు సైతం చేత పట్టుకుని ఎమ్మెల్యేలు, మంత్రుల వెంట పాల్గొంటున్నారు. నిజంగా పాఠశాలలో రాజకీయ వాతావరణం కనిపించకూడదంటే వారినీ రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకుండా నిషేధం విధించొచ్చు కదా. అది మానేసి రాజకీయ గుర్తులు కనపడకూడదనో, వేరెవ్వరూ రాకూడదనో ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలు విధించి, ఏకంగా రాజకీయ నేపథ్యం ఉన్న అనుమతించడం వెనుక మర్మం ప్రజలకు అర్థం కాని అంశమేమి కాదు.

జిల్లాలో రెండు విడతల్లో చేపట్టిన నాడు-నేడు కార్యక్రమంలో అధిక శాతం పనులకు వైసిపి నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్టర్లుగా వ్యవహరించారు. వారికి చెల్లించాల్సిన బకాయిలు వందల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయి. రెండు విడతల్లో కలిపి 1092 స్కూళ్లకు రూ.445.35 కోట్లను కేటాయించగా, అందులో వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి రూ.181.13 కోట్ల పనులనే చేయగలిగారు. పనులు చేసిన వాటికి బిల్లుల కోసం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి స్కూల్ మేనేజింగ్ కమిటీ సభ్యులు చుక్కలు చూపిస్తున్నారు. స్కూళ్లకు ఎన్నికైన కమిటీల్లో అధికశాతం టిడిపి నాయకులే కావడంతో బిల్లుల చెల్లింపులకు మోకాలడ్డుతున్నారు. బిల్లులపై స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ సంతకం చేయడానికి నిరాకరించడంతో బిల్లుల ప్రాసెస్ ఆగిపోతోంది. అటువంటి వారంతా సమగ్ర శిక్షా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. గ్రామంలో మీ సమస్యను మీరే పరిష్కరించుకోవాలంటూ అధికారులు తిప్పి పంపడంతో వారు ఉసూరుమంటూ వెళ్లిపోతున్నారు. స్కూళ్లలో రాజకీయాలు తావుండకూడదని చెప్తున్న ప్రభుత్వం, ఆ కమిటీలు, చైర్మన్లే రాజకీయ ఇబ్బందులు సృష్టిస్తున్న పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తోంది. వీటిని చక్కదిద్దడం మానేసి, వారికి రక్షణ కవచంలా ఉండే ఆంక్షలు విధించడమేమిటని మేధావులు ప్రశ్నిస్తున్నారు.



నినాదాలు చేస్తున్న గిరిజనులు

## ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి – కొత్తూరు

జిల్లాలో తక్షణమే ఐటిడిఎను ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యాన మండలంలోని గొట్టిపల్లి పంచాయతీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు గిరిజనుల అభివృద్ధి కృషి చేసిన పరిస్థితి ఏమాత్రమూ కనిపించడం లేదన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రోడ్ల సౌకర్యం, గర్భిణులకు వైద్య సదుపాయం, గిరిజన భూములకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలతో గిరిజనులు మరణిస్తున్నారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే కేన్సర్, గ్యాస్ట్రిక్ లాంటి సమస్యలతో ప్రాణం పోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. అలాగే నాన్ షెడ్యూల్ గ్రామాలను తక్షణమే 5వ షెడ్యూల్లో కలిపేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు గేదెల ఎండయ్య, ఆరిక గణపతిరావు, ఆరిక రవి, గేదెల రమణమ్మ, ఆరిక బోడమ్మ, ఆరిక త్రినాధరావు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

## వైభవంగా 'కొత్తమ్మతల్లి' ఉత్సవాలు

### వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి:** సెప్టెంబరు 23 నుంచి 25 వరకు నిర్వహించనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. కొత్తమ్మతల్లి ఆలయం ఆవరణలో మండలస్థాయి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారు మన్ననలు పొందేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాల్లో ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత ఎక్కువ మంది కార్మికులను వినియోగించు కోవాలన్నారు. క్యూలైన్‌లో ఉన్న పెద్దలకు చిన్నారులకు నిత్యం తాగునీరు, పాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడో రోజు జంగిడితో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని,ఆ సమయంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఈ మూడు రోజులు అగ్నిమాపక, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఈనెల 17న కొత్తమ్మతల్లి గాలి గోపురం ప్రారంభించ నున్నట్లు తెలిపారు, అదేవిధంగా ఆలయానికి రంగులు, విద్యుదీకరణ అలంకరణ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, సిఐ కె.శ్రీనివాసరావు, ఆలయ ఇఒ రాధాకృష్ణ, టిడిపి నాయకులు బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.



ఇల్లు అప్పగిస్తున్న సభ్యులు

## నిరుపేదకు ఇల్లు అందజేత

**వజ్రపుకొత్తూరు:** మండలంలోని పూండికి చెందిన స్ఫూర్తి సేవా సంస్థ నందిగాం మండలం మర్లపాడుకు చెందిన సందిపేట మహాలక్ష్మికి ఇల్లు నిర్మించి ఇచ్చారు. సెంటు భూమి లేక ఇద్దరి ఆడ పిల్లలతో నిలువ నీడ లేని ఆమెకు స్ఫూర్తి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కెంగువ రాంబాబు అండగా నిలిచి ఆ సేవా సంస్థ ప్రతినిధులు 25 మంది సహకారంతో రూ.3.70 లక్షలు వెచ్చించి ఇంటిని నిర్మించి ఇచ్చారు. దీంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రావణ మాసం కావడంతో ఆమె శనివారం గృహప్రవేశం చేశారు. గృహప్రవేశంలో ఆమెతో పాటు స్ఫూర్తి సేవా సంస్థ ప్రతినధులు పి.గోవిందరావు, బి.మన్మథరావు, ఉత్తరాల బాలరాజు, సైని హేమారావు, యువతర సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, గున్న వెంకటరమణ తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గించాలి

**పొందూరు:** ఉపాధ్యాయులపై పనిభారాన్ని తగ్గించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. పట్టణంలోని డిటిఎఫ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలను దృష్టి మళ్లించే ప్రయత్నంలో భాగంగానే అనవసరమైన బోధనేతర పనులను ఉపాధ్యాయులపై రుద్దుతున్నారన్నారు. 11వ పిఆర్‌సి బకాయిలు, డిఎ బకాయిలను చెల్లించకుండా తాత్సారం చేయడం, నేటికీ 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. డిటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి గురుగుబెల్లి భాస్కరరావు, మండల బాధ్యులు గండెం రామారావు, చౌదరి వేణుగోపాలరావు, జి.సిగడాం, సంతకవిటి, పొందూరు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.



జన్మదిన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న విప్ అశోక్

## 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి- కవిటి

ప్రజలే నా ఆస్తి, కార్యకర్తలే నా బలమని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ అశోక్ పుట్టిన రోజును పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రచురించిన ప్రత్యేక సంచికను శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా ప్రచురించే ప్రజాశక్తి పత్రిక తన పుట్టినరోజును పురస్కరి ంచుకుని ప్రత్యేక సంచిక ప్రచురించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా గడిచిన 11 ఏళ్ల ప్రయాణంలో తనను ఆదరించి, అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో పనిచేసి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, దీనికి అందరి సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, నాయకులు బెందాళం రమేష్, ఆరింగి మధు, హరికృష్ణ బిసాయి, బెందాళం మదన్‌మోహన్, కొండా శంకర్‌రెడ్డి, తమరాల జయరాం, ప్రజాశక్తి పలాస డిఒ జి.ఉమామహేశ్వరరావు, కవిటి, కంచిలి, సోంపేట విలేకరులు సత్యనారాయణ, రాజేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతానికి కానరాని వంశ'ధార'

● వెలవెలబోతున్న సాగునీటి చెరువులు
● ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఆరుగాలం శ్రమించి ప్రజలకు అన్నం పెట్టి దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న అన్నదాతలు ఏటా పంట సాగు చేసే సమయంలో అవస్థలు పడుతున్నారు. వరుణుడు కరుణిస్తేనే తప్ప పంట పండని పరిస్థితి నెలకొంది. అయితే ఈ ఏడాది రైతులు ఎన్నో ఆశలతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నారు మడులను సిద్ధం చేశారు. ఉబాలు చేసేందుకు ఇరుకుగా భూమిని దున్నారు. అలాగే పంట సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టుకున్నారు. ఇలా అన్నదాతలు వ్యవసాయం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే పంట సాగు చేసేందుకు అవసరమైన సాగు నీరు అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



చుక్క నీరు పారని వంశధార కాలువ

పలాస నియోజకవర్గం పరిధిలోని వజ్రపుకొత్తూరు, పలాస, మందస మండలాల్లో రైతులు దాదాపుగా 40 వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. దీనిలో రైతులు సుమారు 70 శాతం వరకు ఎద పద్ధతిని అనుసరిస్తుంటే మిగిలిన భూమిని ఉబాల పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఈ ఏడాది తొలకరి జల్లులు సకాలంలో కురవడంతో రైతులు ఎన్నో ఆశలతో జూన్ నెల చివరి వారంలోనే విత్తనాలు వేశారు. ప్రస్తుతం ఎదతో పాటు వరినారు మడులు ఎదుగు దశలో ఉంది. అయితే ఈ దశలో నీరు తడుపు లేకపోవడంతో ఎదతో పాటు నారుమడులు ఎండి పోతున్నాయి. అలాగే ఉబాలు వేసేందుకు వీలుకాక పంట భూములు వరినాట్లు పడక బేలగా దర్శనం ఇస్తున్నాయి.

### శివారు ప్రాంత రైతులు ఎదురు చూపులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో గతేడాది జూలై 24 నాటికి పెద్దబొడ్డపాడు తరువాత సీతాపురం శివారు ప్రాంతం రైతులకు నీరందించారు. కాలువల మరమ్మతులు, పూడిక తొలిగించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే ఈ ఏడాది మాత్రం సాగునీరు అందించలేక చేతులు ఎత్తేశారు. దీంతో రైతులు పాలకులు, అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఊదర గొట్టే ప్రసంగాలు ఇచ్చిన నాయకులు ఈ ఏడాది చుక్క నీరూ అందించలేక బొర్లపడ్డారని విమర్శిస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని కొండవూరు, పాతటెక్కలి, పొల్లాడ, నారాయణపురం, పెద్దబొడ్డపాడు, సీతాపురం, కుర్మానాథపురం, కొల్లిపాడు, కిడిసింగి, తాడివాడ, గుళ్లలపాడు తదితర గ్రామాలకు వంశధార ఎడమ కాలువ ప్రధాన కాలువ నుంచి 68 ఆర్‌ఎల్ కాలువల ద్వారా శివారు ప్రాంతాలకు సాగు నీరు అందాల్సి ఉంది. అలాగే పలాస మండలంలోని జగన్నాథ సాగర్ నుంచి అంతరకుడ్డ, పెద్దబాడాం, గుళ్లలపాడు, తాడివాడ, కిడిసింగి, వజ్రపుకొత్తూరు వరకు దేశ బట్టి ద్వారా సాగు నీరు చేరాల్సి ఉంది. అయితే ఈ ఏడాది చుక్క సాగునీరు అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండగా ఆగస్టు నెల వచ్చి పది రోజులు గడుస్తున్న కొన్నిచోట్ల ఉబాలు లేక వరినాట్లు పడని పరిస్థితి ఉండటంతో రైతులు అయోమయం చెందుతున్నారు. ఒక వైపు వంశధార నీరు రాక మరో వైపు వర్షాలు ఊరిస్తూ ఉసురు మనిపిస్తున్నాయి. దీంతో పంటలు కళ్ల ముందే ఎండిపోతుండగా ఆగస్టు నెల వచ్చినా కొన్నిచోట్ల ఉబాలు లేక వరినాట్లు పడని పరిస్థితి ఉండటంతో రైతులు అయోమయం చెందుతున్నారు. ఒక వైపు వంశధార నీరు రాక నాగం మరో వైపు వర్షాలు ఊరిస్తూ ఉసురుమనిపిస్తున్నాయి. దీంతో అన్నదాతలు వంశధార నీరు కోసం ఎదురు చూస్తున్నారు.

వంశధార సాగునీరు చెరువుల్లోకి చేరి నీటితో నిండుగా కళకళలాడాల్సిన చెరువులు నీరు రాక వెలవెలబోతున్నాయి. ఏడాదికి సరిపడా సాగు నీటిని చెరువుల్లో నింపి దీనిపైన రైతులు ఆధారపడతారు. అయితే చెరువుల్లో చుక్క నీరు కూడా లేకపోవడంతో పంట సాగుపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. వంశధార నీరు రాకపోవడంతో ఆకాశం వైపు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.



నీరు లేక వెలవెలబోతున్న కిడిసింగి చెరువు

### పంటలు ఎండిపోతున్నాయి



గతేడాది ఈ సమయానికి ఉబాలు వేయడంతో పాటు రెండో దఫా ఎరువులు వేయడానికి సిద్ధపడ్డాం. కానీ, ఇప్పుడు పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. వంశధార నీరు సకాలంలో అందుతుందని నమ్మకంతో జూన్ నెల 28న విత్తనాలు వేశాము. ఐదెకరాల భూమిని ఎద పద్ధతిలో సాగు చేస్తున్నాను. ఇప్పటికే కలుపు నివారణకు మందు పిచికారీ చేశాను. వంశధార నీరు రాకపోవడం దానికి తోడు వర్షాలు లేకపోవడంతో కలుపు మొక్కలు పెరిగిపోతున్నాయి. వరి నాట్లు ఎండిపోతున్నాయి. పాలకులు, అధికారులు స్పందించి శివారు ప్రాంతం రైతులకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి.

– తమ్మినేని చంద్రశేఖర్, రైతు, సీతాపురం

# యూరియా కొరతపై సర్పంచ్‌ల గళం

● మండల పరిషత్ సమావేశంలో టిడిపి సర్పంచ్‌ల ఆవేదన
● ఎఒపై మండిపాటు

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మండల రైతాంగమంటే వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడుకు ఎందుకంత పక్షపాత ధోరణి అని మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రశ్నించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి కిల్లి ఉషారాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది యూరియా, ఎరువుల కొరతతో రైతులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏ మండలానికి రాని ఎరువులు, యూరియా కొరత పొందూరు మండలానికి వచ్చిందని దీనికి జిల్లా యంత్రాంగం, వ్యవసాయాధికారులు, వ్యవసాయ శాఖామంత్రే కారణమని పిల్లల వలస సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు, తుంగపేట సర్పంచ్ వేణుగోపాలరావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ మండలంలో కొన్ని గ్రామాలకు యూరియా కేటాయింపులు జరగలేదని, కొన్ని నియోజకవర్గాలకు వందల లోడ్లు కేటాయింపులు చేసిన అధికారులు పొందూరు మండలానికి ఎందుకు చాలీచాలని కేటాయింపులు చేస్తారని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావును ప్రశ్నించారు. ఎరువుల కొరతపై ప్రశ్నిస్తున్న రైతులకు తామేమి సమాధానం చెబుతామని టిడిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండిపడ్డారు. మండలంలో ఎరువుల కొరత సృష్టించడంపై జిల్లా యంత్రాంగంపై రాష్ట్రప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. మండలంలోను ఎరువుల పంపిణీలో నిర్లక్ష్యం వహించి పక్కదారి పట్టేందుకు ప్రయత్నించిన సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లపై ఏమి చర్యలు తీసుకున్నారని మండల వ్యవసాయాధికారిని ప్రశ్నించారు.



అధికారులను ప్రశ్నిస్తున్న పిల్లలవలస సర్పంచ్ పోలినాయుడు

మండల పరిషత్ సమావేశం మొత్తం ఎరువులు, యూరియా కేటాయింపుల పైనే జరిగింది. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటేష్, ఎంపిడిఒ మన్మధరావు, ఎంపిటిసిలు కూన ప్రమీల, ఎ.వాణి, కె.సూర్యారావు, ప్రత్యేక ఆహ్వానితులు వండాన మురళి, సర్పంచ్‌లు జె.శ్రీనివాసరావు, కె.జ్యోతి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పొందూరులో కార్డాన్‌సెర్చ్

ప్రజాశక్తి- పొందూరు

పట్టణంలోని గొడగల వీధి, వెంకటేశ్వర కాలనీలో శనివారం ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్డాన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు చేపడుతూ, ఇంటి ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనాల అనుమతి పత్రాలను పరిశీలించారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న పద్మశాలి సంఘ నాయకులు


## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

పద్మశాలీయులు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం నేతన్నలకు రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించడాన్ని స్వాగతిస్తూ, అంతరించిపోతున్న చేనేత కళను ప్రోత్సహిస్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. సిఎం కేంద్ర, రాష్ట్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పద్మశాలి డైరెక్టర్ కూచెట్టి కాంతారావు, మండల యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్, పప్పు కృష్ణ, పేరిశెట్టి దశరథ, మొండి రాము, అప్పన్న, షణ్ముఖ, సాయమ్మ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**పలాస:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ అన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని బొడ్డపాడులో ఎఐకెఎం జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దెల రామారావు సంయుక్తంగా శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఓట్ల తొలగింపునకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 64 లక్షల ఓట్లు తొలగింపునకు శ్రీకారం చుట్టారని అన్నారు. మిషన్ రీడబుల్ ఫార్మట్‌లో ఎలక్ట్రానిక్ ఓటర్ లిస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు.



నిరసన తెలుసుకున్న నాయకులు

## మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం :** సూపర్ స్టార్ మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా స్థానిక ఎంబి అఫిషియల్ గ్రూప్ సభ్యులు 50 మంది అనాథలకు ఆహార పొట్లాలు పంపిణి చేసి ఆకలి దప్పిక తీర్చారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ 4,500 పైగా చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించి పేదలకు అండగా నిలిచారని అనానరు. కార్యక్రమంలో ఎస్.చింతామణి ఆచారి, ఎస్.వెంకటరావు ఆచారి, ఎస్.రమేష్ కుమార్ ఆచారి, ఎస్.సాయి కుమార్ ఆచారి, మణికంఠ పట్నాయక్, జగన్ పండిత్ పాల్గొన్నారు.

## 'సీతాకోకచిలుక' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- పలాస

శైలర్ క్రియేషన్ బ్యానర్‌పై డాక్టర్ ఆర్.రాము స్వీయ రచన దర్శకత్వంలో నిర్మితమైన సీతాకోకచిలుక పోస్టర్ లాంచ్‌ను, ట్రైలర్‌ను కాశీబుగ్గ రామాలయం ఆవరణలో శనివారం మన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సినీ హబ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న నిర్మాతలకు సబ్సిడీలతో చిత్ర నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. జిల్లా యాస, భాష ఈ చిత్రంలో వాడుకలోకి తీసుకురావడం హర్షదాయక మన్నారు. చిత్ర దర్శకులు ఆర్.రాము మాట్లాడుతూ పాతతరం ఆచారాన్ని ఆచరిస్తూ, ఆధునిక పోకడలను అనుసరిస్తూ, సమయస్ఫూర్తితో ఎదిరిస్తూ, మగదిక్కు లేని కుటుంబాన్ని ముందుకు నెట్టుకొస్తున్న సీత నడుముకు కోక చుట్టి చిలక లా' ముందుకు సాగుతున్న ఇతివృత్తమే ఈ సీతాకోకచిలుక అని అన్నారు. సోషల్ వర్కర్ మురళీదొర మాట్లాడుతూ మన జిల్లాలో చలనచిత్ర నిర్మాణం జరిగేటప్పుడు దూర ప్రాంతం నుంచి వచ్చిన చిత్ర మండలికి సంపూర్ణ సహకారం మనమే అందించాలని తెలిపారు. యాళ్ల సంతోష్, టి.మన్మథరావు, నటీనటులు డాక్టర్ కుమార్ నాయక్, మద్దు జస్వంత్, జోగి సంతోష్, భారతి, రజిని, క్రాంతి, రమ్య, రక్షిత, సుంకర రాజు, ఎడిటర్‌గా ఎల్.రుద్ర, అసిస్టెంట్ డైరెక్టర్ క్రాంతికుమారి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కుమార్ నాయక్

## ఘనంగా రాఖీ పండగ

ప్రజాశక్తి- కవిటి

భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలోని ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బివికె సమితి సహ సైక్షణిక డి.రాజశేఖర్ మాట్లాడుతూ 'నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష... మన ఇద్దరం దేశానికీ, ధర్మానికీ రక" అనే స్ఫూర్తిని విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పరస్పరం రక్షలు కట్టుకొని బంధుత్వాన్ని పునరుద్ధాటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షుడు బల్లెడ యజ్ఞానంద్, ఆరంగి వెంకటరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.అనిల్, ఉపాధ్యాయులు శిరీష, కృష్ణకుమార్, సుహాసిని, జ్యోతి అంజలి జ్యోతి, ఝాన్సీ, లక్ష్మి, మాదికమ్మ, రాజేశ్వరి, నిర్మల, సరిత, ధర్మారావు, వెంకటరావు పాల్గొన్నారు.

**నరసన్నపేట** స్థానిక వైసిపి కార్యాలయంలో పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్యకు మహిళా అధ్యక్షులు గురుబెల్లి వెంకట రమణి, జలుమూరు మండల మహిళా అధ్యక్షులు తర్ర మాధవి, బుద్దల రేవతి, పొట్నూరు ప్రత్యూష, లోట్ల ఝాన్సీరాణి రాఖీ కట్టారు.

**ఇచ్ఛాపురం :** ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యాన అనాథ శరణాలయంలో పిల్లలకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మోహన్, వెంకటేష్, కార్యదర్శి కాదా రామకోటి, కె.రామారావు, పి.దినేష్, బి.షణ్ముఖ, తులసీదాస్ పాల్గొన్నారు.



పలాస : రాఖీలు కడుతున్న చిన్నారులు


**రణస్థలం రూరల్:** అన్నా చెల్లెళ్ల అనురాగం, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా శనివారం తన క్యాంప్ కార్యాలయంలో పలువురు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆడపడచులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**పలాస :** మండలంలోని రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్ ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ప్రేమతో రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ అన్న చెల్లెలు ప్రేమానురాగాలకు ప్రతిబింబమే రాఖీ పండగ అని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి మాటలాడుతూ పాఠశాల దశ నుంచి విద్యార్థులు అన్నా చెల్లెళ్లుగా మేలగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాళాసు శ్రీను, ఉపాధ్యాయులు అనుదీప్, దాలేటి, సూర్యతేజ, లావణ్యకృష్ణ, ప్రవీణ, వార్డెన్స్ మౌనిక, అనితా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కొంగరాం గ్రామంలో స్వామినాథన్ శత జయంతి సభ నిర్వహించారు. ముందుగా స్వామి నాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ కమిషన్ చైర్మన్‌గా రైతులకు గిట్టుబాటు ధర కోసం సి2050 ఫార్ములాను రూపొందించి ప్రభుత్వం ముందుంచారని గుర్తుచేశారు. రైతులను ఆదుకుంటామని కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి, రైతులను నట్టేట ముంచే విధానాలను అవలంభిస్తోందని దుయ్యబట్టారు. పంటలు పండే భూములను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నాయని, దీనికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వంత పాడుతోందని విమర్శించారు. మహిళా రైతుల హక్కుల కోసం, వ్యవసాయరంగ అభివృద్ధి కోసం, సమగ్ర భూ, రైతు, రక్షణ సమస్యలపై రాజ్యసభ సభ్యునిగా ప్రస్తావించిన ఘనత స్వామినాథన్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన సిఫార్సులను అమలు చేయించుకోవడమే ఆయనకు ఘన నివాళి అన్నారు. నక్క.లక్ష్మినారాయణ, పి.రాము, ఎన్. చిరం జీవి, ఎన్.రంగారావు, పి.రాంబాబు, రఘు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రమణ



అప్పలనాయుడు మృతదేహం

## వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- నరసన్నపేట

మండలంలో లుకలాంకు చెందిన పిల్ల అప్పలనాయుడు (66) చీమల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అప్పలనాయుడు కొన్నేళ్లుగా రెండు కాళ్ల ముడుకులు పనిచేయడం లేదు. దీంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురై ఈ నెల 1న రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో ఉన్న చీమల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనని కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. మృతుని కుమారుడు ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ దుర్గా ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పరీక్షల విధానంపై పునరాలోన చేయాలి

**టెక్కలి :** ప్రభుత్వం కొత్తగా ఈ విద్యాసంవత్సరం నుంచి చేపడుతున్న పరీక్ష జవాబుపత్రాలు మూల్యాంకన చేసి యాప్‌లో నమోదు చేసే నూతన ప్రక్రియ విదానంపై విద్యాశాఖ అధికారులు పునరాలోచించుకోవాలని యుటిఎఫ్ జిల్లా సహధ్యక్షులు కురమాన దాలయ్య కోరారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన విధానం మంచిదైనా ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుందన్నారు. ప్రాథమికస్థాయి పాఠశాలల్లో ఒక్కరే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుంటారని, అటువంటి పాఠశాలల్లో ఈ విధానం అమలుపై భారంతో కూడుకుందన్నారు.

## పేదలకు అండ

**కోటబొమ్మాళి :** అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని మంత్రి అన్నారు. నిమ్మాడ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు రూ.23,44,463 చెక్కులను అందజేశారు. అలాగే రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రికి రాఖీలు కట్టారు.



హర్షం వ్యక్తం చేస్తున్న డీలర్ల సంఘం నాయకులు

## గోదాం ప్రక్షాళనపై డీలర్ల హర్షం

**లావేరు:** లావేరు, రణస్థలం మండలాల పరిధిలోని గ్రామాల్లోని రేషన్ దుకాణాలకు పౌరసరఫరాల సరుకులు బియ్యం, పంచదార ఇతర సరుకులు లావేరు గోదాం నుంచే వెళ్తుంటాయి. ఇక్కడ సిబ్బంది అందరిపై బదిలీ వేటు వేసి ప్రక్షాళన చేయడంతో డీలర్ల సంఘం అధ్యక్షుడు లంక అబ్బినాయుడు, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రమేష్, బాడిత హరికృష్ణ, ఇజ్జు సత్తిబాబు, దన్నాన రామ్మూర్తి, యినపకుర్తి రమణ, ఆకుల అప్పలనాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావుకు, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**ఇచ్ఛాపురం :** జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ ఆధ్వర్యాన శనివారం జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇచ్ఛాపురం పట్టణంలో బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ద్వారా రాజీవ్ గాంధీ పనిచేసి భారతదేశ ప్రధానమంత్రి పదవిని అలంకరించారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం ఉన్న యువత ప్రజా సమస్యలపై పోరాడి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాసుపత్రి చక్రవర్తి రెడ్డి పాల్గొన్నారు.



జెండాను ఎగురవేస్తున్న కిరణ్‌కుమార్







ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే

# డాక్టర్ బెందాళం అశోక్

జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం **8 పేజీలు**

Advt. Feature

ఆదివారం 10-8-2025 శ్రీకాకుళం జిల్లా

- నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక దృష్టి
- సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
- ప్రజలే ఆస్తి, కార్యకర్తలే నా బలం
- ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

# అభివృద్ధికి అడ్రస్‌గా మారుస్తా...

ప్రజాశక్తి – కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధికి అడ్రస్‌గా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. అందులో భాగంగా నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించానన్నారు. గుర్తించిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉద్దానం ప్రాంత అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నానన్నారు. అర్హతే ప్రాతిపదికగా, పేదరికమే ప్రామాణికంగా పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడానికి ప్రజల ఆశీస్సులు, ఆదరాభిమానాలు... టిడిపి నాయకులు, కార్యకర్తల కృషి కారణమన్నారు. తనకు ప్రజలే ఆస్తి అని, కార్యకర్తలే బలమన్నారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పుట్టినరోజును పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రాజకీయ ప్రస్థానం, నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధిపై పలు అంశాలను పంచుకున్నారు.

**? వైద్య వృత్తిలో ఉన్న మీరు రాజకీయ వారసత్వం ఉండడంతో రాజకీయాల్లోకి రావాలని ముందే నిర్ణయించుకున్నారా?**

**అశోక్ :** వైద్యునిగా ఉన్న నేను అప్పటి పరిస్థితుల్లో యాదృచ్ఛికంగా రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. 2014 ఎన్నికల సమయంలో అప్పటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వైసిపికి వెళ్లిపోవడంతో నాన్న, మాజీ ఎంపిపి బెందాళం ప్రకాష్‌కు అవకాశం వచ్చింది. అయితే ఆయన అనారోగ్యం దృష్ట్యా నన్ను ఆ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. దీంతో నా జీవితం ఇక రాజకీయాలతోనే అని అప్పుడే గట్టిగా నిర్ణయించుకున్నాను. అలా ప్రజా జీవితంలోకి అడుగు పెట్టాను.

మిగతా 2లో















## బెందాళం అశోక్ బయోడేటా



**పేరు :** డాక్టర్ బెందాళం అశోక్

**తల్లిదండ్రులు :** బెందాళం జ్యోతిబాల, ప్రకాష్ (మాజీ ఎంపిపి)

**జననం :** ఆగస్టు 10, 1982

**స్వస్థలం :** రామయ్యపుట్టుగ, కవిటి మండలం

**విద్యార్హత :** బిడిఎస్, డిప్లమో ఇన్ ఇన్‌ప్లాంటాలజీ

**వృత్తి :** బిడిఎస్ దంత వైద్యులు

**భార్య :** నీలోత్పల

**కుమార్తె :** కీర్తి

**రాజకీయ నేపథ్యం :** వైద్య వృత్తిని వదిలి తండ్రి వారసునిగా 2013లో రాజకీయరంగ ప్రవేశం. 2014లో తొలిసారిగా సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 26,278 ఓట్ల మెజారిటీతో విజయం. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా 7,483 ఓట్ల మెజార్టీతో గెలుపు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి హ్యాట్రిక్ గెలుపు. ప్రభుత్వ విప్‌గా నియామకం.

## ఇచ్ఛాపురానికి వంశధార జలాలే లక్ష్యంగా...



శంకుస్థాపన చేస్తున్న విప్ అశోక్ (ఫైల్)

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**

ఇచ్ఛాపురానికి ఎలాగైనా వంశధార జలాలు తీసుకొచ్చే లక్ష్యంగా ప్రభుత్వం విప్ డాక్టర్ బెందాళం అశోక్ భగీరథ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో ఏప్రిల్‌లో నెలరోజులు ప్రజలు ఎదుర్కొన్న తాగునీటి సమస్యకి వంశధార జలాలతో తాత్కాలిక పరిష్కారంతో చెక్ పెట్టారు. మున్సిపాలిటీకి వేసవిలో గతంలో ఎప్పుడు లేని విధంగా తాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో మున్సిపల్ పాలకవర్గం చేతులు ఎత్తేసింది. దీంతో ప్రజలు పడుతున్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం విప్ రంగంలో దిగారు. పట్టణంలో సంతపేట వద్ద జలజీవన్ మిషన్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని వంశధార జలాలను తాత్కాలికంగా అనుసంధానం చేశారు. దీంతో నెలరోజులుగా పడుతున్న తాగునీటి బాధలు తగ్గించడంతో ప్రజలకు ప్రభుత్వ విప్ కృషిపై అపారమైన నమ్మకం ఏర్పడింది. సమస్య తన దృష్టికి వచ్చిన వారం రోజుల్లో ఉద్దానం ప్రాజెక్టు ద్వారా వస్తున్న వంశధార జలాలను ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. గతంలో కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు పర్యటన సందర్భంగా ఇచ్ఛాపురం తాగునీటి సమస్య పరిష్కారంపై సమీక్షించి తాగునీటి సమస్య తీవ్రతపై సమీక్షించారు. మున్సిపాలిటీ ఆవిర్భావం నుంచి 1,2,3 వార్డులు రత్తకన్న, బెల్లుపడ వీధుల్లో కుళాయి నీరు ఇప్పటికీ అందుబాటులో లేపోవడం శోచనీయం. ఎఐబి పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందించేందుకు సమగ్ర నీటి పథకం నుంచి రూ.62 కోట్లతో ప్రతిపాదనలు త్వరలో ఎఐబి తాగునీటి పథకానికి సంబంధించి నిధులు విడుదలకు కృషిచేస్తూ, వంశధార జలాలను ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి తెచ్చేందుకు ప్రభుత్వ విప్ అపర భగీరథుడులా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## చరిత్రగా మిగిలిన 'కొబ్బరి మార్కెట్'

**ప్రజాశక్తి- కంచిలి**

కొబ్బరి పంట అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని ఉద్దానం ప్రాంతం అయితే... కొబ్బరి వ్యాపారం అంటే మాత్రం టక్కున గుర్తొచేది కంచిలి గ్రామం. అంతగా కొబ్బరి వ్యాపారానికి పేరు గాంచింది కంచిలి. పాత జాతీయ రహదారికి ఆనుకుని అడు గడుగునా కనిపించే కొబ్బరి బడ్డీలు, టోకు వర్తకుల హడావుడి, నిత్యం ఎగుమతులు, దిగుమతులు చేస్తు రాకపోకలు సాగించే కొబ్బరి లారీలతో కంచిలి మండలం కేంద్రం కళకళలాడుతూ ఉండేది. అయితే ఉద్దానాన్ని వణికించిన వరుస తుపానులు, కొబ్బరి పంటకు ఆశించిన తెగుళ్ల కొబ్బరి పంటను నాశనం చేయడంతో ఆ ప్రభావం కంచిలి కొబ్బరి మార్కెట్‌పై పడి, ప్రస్తుతం కళావిహీనంగా మారి తన ఉనికినే కోల్పోయిన దుస్థితికి చేరుకుంది. అయితే ఏళ్ల తరబడి కొబ్బరి బడ్డీలను, కొబ్బరి పనులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న కొబ్బరి కార్మికులు మాత్రం స్థానికంగా ఉపాధి లేక, ఆ పనులను విడిచి పెట్టలేక, తక్కువ వేతనాలకే పనులు చేస్తూ... జీవనం వెళ్లదీస్తున్నారు. అయితే చాలా మంది ఇక్కడ సరైన ఉపాధి అవకాశాలు లేక కుటుంబాలను ఇక్కడే విడిచిపెట్టి, అహ్మదాబాద్, బెంగుళూరు, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు వలస కూలీలుగా వెళ్తుతున్నారు. అయితే ఏళ్ల తరబడి కొబ్బరి కార్మికులుగా తమ జీవనం వెళ్లదీస్తున్న వారికి సైతం యజమాన్యాలు సరైన వేతనాలు చెల్లించక, పనులు చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించక పోతుండటంతో కొబ్బరి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొబ్బరి కార్మికుల్లో ఉన్న నిరక్షరాస్యత, అవగాహనా లేమి కారణంగా కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, కార్మిక చట్టాల ద్వారా సంక్రమించే హక్కులు అందకుండా పోతున్నాయనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. కార్మికుల్లో కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన సంబంధిత అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుండడం, చట్టాలను చట్టు బండలు చేస్తున్న యజమానులకే కొమ్ము కాస్తుండటం కార్మికుల ఇబ్బందులను మరింత రెట్టింపు చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. తమ హక్కుల సాధన కోసం స్థానిక కొబ్బరి కార్మికులు యూనియన్‌గా ఏర్పడి తమ పోరాటం కొనసాగిస్తున్నారు. ఏళ్ల తరబడి పోరాటాలు సాగిస్తున్నా ఆశించిన హక్కులు సాధనలో పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతున్నా మని, దీనికి పాలకులు, అధికారుల ఉదాసీనత కూడా కారణమని కార్మిక సంఘ నాయకులు, కార్మికులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యాజమాన్యాలు స్పందించి తమకు చెల్లించాల్సిన న్యాయ మైన వేతనాలను చెల్లించడమే కాకుండా ప్రమాదబీమా, ఆరోగ్య బీమా సదు పాయాలు, ఇతర సౌకర్యాలను కల్పిం చాలని వారంతా కోరుతున్నారు. అప్పటివరకు తాము పోరుబాట విడిచేది లేదంటూ స్పష్టం చేస్తున్నారు.



## అభివృద్ధికి అడ్రస్‌గా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

ఆ సమయంలోనే నాన్న నాతో చెప్పిన మాటలు... నీకు నేను ఆస్తులు ఇవ్వలేకపోవచ్చు. కానీ అంతకంటే విలువైన ప్రజాభిమానం, ఆదరణ ఇస్తున్నాను. భవిష్యత్‌లో ఇవే నీ ఆస్తి. అప్పట్నుంచి ఇప్పటివరకు ఆ మాటలే నాకు మార్గనిర్దేశం చేస్తున్నాయి. నియోజకవర్గంలో ఎవరు, ఏ సమయంలో నా ఇంటి తలుపు తట్టినా వారికి నేనున్నాననే భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నానంటే ఆ పలుకులే పునాది.

**? ఈ 11 ఏళ్ల ప్రయాణంలో బలమైన నాయకునిగా మారడంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, ఎదురైన అనుభవాలు?**

**అశోక్ :** నాకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన తర్వాత ఇంటింటికీ తెలుగుదేశం అనే కార్యక్రమం పార్టీ చేపట్టింది. అది నన్ను నేను నిరూపించుకోవడానికి ఒక అవకాశంగా ఉపయోగించుకున్నాను. ఆ సమయంలో నియోజకవర్గంలో ప్రతి ఇల్లు తిరగడంతో ప్రజలకు నాపై నమ్మకం కలిగింది. దానికి తోడు నాన్న రాజకీయ అనుభవం, రాజకీయ ప్రస్థానం అదనపు బలంగా మారాయి. ఎవరు, ఏ సమయంలో వచ్చినా వారిని అక్కున చేర్చుకోవడంతో ప్రజలకు ఓ భరోసా దొరుకుతోంది. ఇలా ప్రజలకు మనం ఇచ్చే గౌరవమే ప్రజల నుంచి ఆదరణ రూపంలో తిరిగి నాకు లభిస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రజలు నన్ను ఓ ఎమ్మెల్యేగా కాకుండా వారి కుటుంబ సభ్యునిగా భావించడమే కారణమని నేను భావిస్తున్నాను. అందువల్లే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవగలిగాను.

**? ఈ 11 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి పనులు ఏమిటి?**

**అశోక్ :** నేను ఎమ్మెల్యే అయిన 2014-19 కాలంలో మొదటి ప్రాధాన్యత రవాణా సౌకర్యంలో భాగంగా పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణం. నేను డాక్టర్‌గా ఉన్నప్పుడు ఇంటి నుంచి సోంపేటలోని నా ఆస్పత్రికి వెళ్లాలంటే భయంగా ఉండేది. అప్పటివరకు ఇటు ప్రయాణం చేయాలన్నా, మనం పండించే పంట విక్రయించాలన్నా చాలా సమస్యగా ఉండేది. దీంతో ఈదుపురం, కళింగపట్నం, బొడ్డపడ, ఒంటూరు, బాతుపురం బ్రిడ్జిలు పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచాం.

వీటికితోడు వైద్యం. కవిటి, రాజపురం, ఇచ్ఛాపురంలో నూతన ఆసుపత్రి భవనాలను నిర్మించాం. మరోవైపు ప్రజలకు చేరువగా సుజల స్రవంతి. కేవలం రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్ ప్రజలకు అందించాం. ఇవన్నీ మొదటి ఏడాదిలోనే సాధించాం. ఇక 2019లో నేను ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీ అధికారంలోకి రాలేదు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై పోరాడడమే తప్ప పరిష్కరించే అవకాశం లేకపోయింది. 2024లో మూడోసారి గెలిచాక నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనే రూ.55 కోట్లు రహదారులకు కేటాయించాం. అందులో రూ.25 కోట్లు పనులు జరిగి బిల్లులు కూడా చెల్లించాం. వీటిలో ప్రధానంగా రూ.23 కోట్లతో అంపురం - ఘాటి - ముకుందాపురం రోడ్డు. పొత్రకొండ - జయంతి కేసుపురం - మాజన్నపురం రూ.2 కోట్లు, తీర ప్రాంతానికి రూ.5 కోట్లు ఈ విడతలో చేస్తున్నాం. ఇక గత ప్రభుత్వం ఆపేసిన మంచినీటి సరఫరా పనులు పునరుద్ధరిస్తున్నాం.

**? కూటమి ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఆరోపణ బలంగా వినిపిస్తోంది?**

**అశోక్ :** ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. గత ఐదేళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న నాకు ప్రాధాన్యత ఇచ్చారా?. నాపై ఓడిపోయిన వ్యక్తి భార్య నాకంటే ముందు ఎలా కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఎంపిపి నిధులు, అవీ ఇవీ అంటూ నా అనుమతులు లేకుండా ఎలా ప్రారంభించగలుగుతున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావుకి ప్రాధాన్యత లేకుండానే పాల్గొంటున్నారా. ఇవన్నీ అనవసరపు మాటలు. ప్రతి కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సమాచారం ఇస్తున్నారు. రావడం, రాకపోవడం అనేది వారి ఇష్టం.

**? మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనా, ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా ఎలా ప్రయాణం చేయగలుగుతున్నారు?**

**అశోక్ :** నాకు వ్యాపారాలు లేవు, ఇసుక దందా లేదు. రియల్ ఎస్టేట్ గురించి అసలే తెలియదు. రాజకీయాల్లోకి వచ్చాక ప్రజలే నా ఆస్తి, కార్యకర్తలే నా బలం. నియోజకవర్గం అభివృద్ధే అంతిమ లక్ష్యం. ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకునే వరకూ సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరకు వస్తున్న వారి సమస్యలు వినేసరికే నాకు సమయం చాలడం లేదు. ఇక ఎవరైనా ఏదైనా ఆరోపించాలంటే ప్రజల అభిమానాన్ని కొల్లగొట్టాడనే ఆరోపించాలి.

**? ఇటీవల ఊరించి, దూరమైన మంత్రి పదవి వరించే అవకాశం ఉందా?**

**అశోక్ :** ఏదో పదవి వస్తుంది, హోదా వెలగబెట్టాలని నేనెప్పుడూ అనుకోలేదు, అనుకోను కూడా. మా నాన్న ఇచ్చిన ఆస్తి ప్రజలు. ఆయన నమ్మకాన్ని నేను కాపాడుకోవాలి. ఇక పార్టీ పరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అను నిత్యం నాకు అండగా ఉంటున్నారు. నాకు తెలిసిందల్లా పనిచేయడం, ప్రజలకు సేవ చేయడం.

**? నియోజకవర్గంలో ఇరిగేషన్ పరిస్థితులను మెరుగుపరిచే చర్యలు తీసుకున్నారా?**

**అశోక్ :** గంగాసాగరం గురించి ఇప్పటికే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో మాట్లాడాం. అంచనాలు కూడా వేయడమైంది. సుంకిలి సాగరం, గంగా సాగరం, ముకుంద సాగరం గొలుసుకట్టు సాగరాలు. అలాగే పైడిగాంకు రూ.30 కోట్లు కేటాయించాం. వీటన్నిటినీ ప్రాధాన్యతా క్రమంలో చేస్తూ 2027కు పక్కాగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం. అదే సమయంలో డాక్టర్ శివాజీలా ఇరిగేషన్‌పై ఆసక్తి చూపించే పెద్దల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నాను.

**? వంశధార - బాహుదా నదుల అనుసంధానం జరుగుతుందా?**

**అశోక్ :** మాట్లాడడం వేరు. పనిచేయడం వేరు. అసలు వంశధార నీరు ఇచ్ఛాపురం వరకూ తీసుకురావాలని అందరూ అంటారు. అయితే అది జరగాలంటే ఏం చేయాలి. దీనిపై వంశధార ఎస్ఇతో మాట్లాడాక వంశధారపై కట్టిన కట్టడాలు సక్రమంగా ఉన్నాయా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దానికి ముందు నేరడి బ్యారేజీ సమస్య పరిష్కారం కావాలి. అది అయితేనే హిరమండలం రిజర్వాయర్‌కు నీరు వస్తుంది. అంటే ముందు వంశధార ప్రాజెక్టు మీద పెట్టుబడి పెట్టాలి. ఎక్కడికక్కడ తుప్పలు మొలిచిపోయి, ఆనకట్టలు పోయి ఉన్నాయి. వాటిని పునరుద్ధరించాలి. దీనిపై రూ.10 లక్షలు ఫండ్ కేటాయించి సర్వే కూడా చేస్తున్నాం. ఇవన్నీ పూర్తయితే వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. ప్రయత్నం అనేది మనం చేస్తే... నేను ఉన్నా, లేకున్నా ఏదో ఒకరోజు ఫలితం అనేది కచ్చితంగా ఉంటుంది.

**? ఉద్యానవన పంటలకు ఊతమిచ్చే పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందా?**

**అశోక్ :** కచ్చితంగా ఉంది. ఇప్పటికే దాని కోసం ప్రయత్నాలు ప్రారంభించాం. ఇటీవల ఔత్సాహికులు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తే దాన్ని కూడా రాజకీయం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నాకు రైతుల అభివృద్ధి ముఖ్యం. అనంతపురంలో పరిశ్రమ ఏర్పాటుకు వచ్చిన ఓ పారిశ్రామికవేత్తల బృందాన్ని నేనే నియోజకవర్గానికి ఆహ్వానించాను. ముఖ్యంగా ఇక్కడి పంటలైన జీడి, పనస, మామిడి నుంచి అదనపు ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నాం. దానికి సంబంధించిన పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి అనువైన స్థలం కోసం పరిశీలన చేస్తున్నాం. డిపిఆర్ కూడా తయారు చేయడమైంది. త్వరలోనే అది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది.

**? కవిటిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఇప్పట్లో జరుగుతుందా?**

**అశోక్ :** ఆ ప్రయత్నం కూడా ప్రారంభమైంది. దీనిపై శ్రీకాకుళం, ఇచ్ఛాపురం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో కమిటీ వేసి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఆదేశాలు వచ్చాయి. డిగ్రీ కళాశాల కోసం కొజ్జీరియా వద్ద బలరాంపురం వెళ్ళే దారిలో 10 ఎకరాలను పరిశీలిస్తున్నాం.

**? మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టారు?**

**అశోక్ :** మత్స్యకార గ్రామాల్లో పాదయాత్ర చేసినప్పుడు వారి సమస్యలు గుర్తించి, వారికి 50 ఏళ్లకే పింఛను అందించే ఏర్పాటు చేసిందే నేను. ఇక వలసలు అధికంగా ఉన్న మత్స్యకారులకు మూడు నెలలకోసారి పింఛను తీసుకునే సదుపాయం కల్పించాం. ముఖ్యంగా వారి చేపల వేటకు అవసరమైన వలలు, బోట్లు, ఇంజిన్లు రాయితీపై అందించడమే కాకుండా డీజల్‌పై రాయితీ ఇచ్చి వారికి వేటకు ప్రోత్సాహం అందించిన ఘనత టిడిపిది. గత ప్రభుత్వంలో మత్స్యకార సామాజిక తరగతికి చెందిన మంత్రి ఉన్నా ఎప్పుడైనా అక్కడ తిరిగిన పరిస్థితి ఉందా.

**? ఇటీవల నియోజకవర్గంలో తలసేమియా బాధితుల సంఖ్య పెరుగుతోంది. వారికి అండగా నిలిచే ప్రయత్నాలు ఏమైనా చేశారా?**

**అశోక్ :** ఇది చాలా పెద్ద సమస్య. ఇటీవలే వరక గ్రామానికి చెందిన ఒక బాలునికి తలసేమియా వ్యాధి నిర్ధారణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయించడమైంది. త్వరలోనే ఆ చిన్నారికి పింఛను కూడా అందిస్తాం. అయితే ఇటువంటి సమస్య ఉన్నవారికి వైజాగ్‌లో ఉన్న కెజిహెచ్‌లో మాత్రమే ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడం జరుగుతుంది. కానీ బాధితులు అక్కడకు వెళ్లేసరికి రక్తం ఎక్కించాల్సి రావడంతో వాటికి రిపోర్టుల్లో నెగిటివ్ చూపిస్తుంది. దీంతో వారికి పింఛను మంజూరు చేయడంలో జాప్యమవుతోంది.

**? బెంతు ఒరియాలకు గుర్తింపు లభిస్తుందా?**

**అశోక్ :** బెంతు ఒరియాల సమస్య పరిష్కారానికి నావంతు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నాను. మొన్న ముఖ్యమంత్రి సమావేశంలో కూడా ఇదే ప్రధాన సమస్యగా ప్రస్తావించాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు, కళాశాలలో ప్రవేశాల సమయంలో కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో వీరికి సమస్యగా మారుతోంది.

దీనిపై ముందు పిటిషన్ పార్టీకి వెళ్లాలి. సమాజంలో గుర్తింపు లేకపోవడం అనేది పెద్ద సమస్య. ఇలాంటి సమస్య ఎవరికీ ఉండదేమో. దీనిపై రాజకీయ ప్రమేయం ఉన్నా వారికి ఏదో ఒక పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ఉంది.

# ఇచ్ఛాపురం అభివృద్ధిలో అశోక్ ముద్ర





ఈదుపురం వంతెన

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**

ఇచ్ఛాపురం నియోజకవర్గం అభివృద్ధిలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పాత్ర సుస్పష్టంగా కనిపిస్తుంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తొలిసారిగా 2014 ఎన్నికల్లో విజయం సాధించినప్పుడు వయసులో చిన్నవాడు. ఎటువంటి అనుభవం లేని వ్యక్తి. ఎమ్మెల్యేగా బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తారని సర్వత్రా ఉత్కంఠతో ఎదురు చూశారు. వరుసగా మూడుసార్లు భారీ మెజారిటీతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అయితే అందరి అంచనాలు తలకిందలు చేస్తూ మొదటిసారి నియోజకవర్గం ప్రగతి పథంలో నడిపేందుకు అనుభవం అక్కర్లేదు లక్ష్యం ఉండాలి. అది అశోక్ దగ్గర ఉండడం వల్ల నియోజకవర్గం అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించారు. ఎవ్వరూ సాధించలేనిది సాధ్యం చేస్తూ ప్రత్యర్థులను హడలెత్తించిన సంఘటనలు ఉన్నాయి. మచ్చుకు ఇచ్ఛాపురం మండలలో ఈదుపురం వద్ద ఉన్న బాహుదా నదిపై వంతెన నిర్మాణానికి దశాబ్దాలు గడిచినా, నేతలు మారినా, ప్రభుత్వాలు మారినా జరగలేదు. ఎమ్మెల్యేగా అశోక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎందుకు ఈ వంతెన నిర్మాణం జరగదో చూస్తానని ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎవరూ ఊహించని విధంగా బాహుదా నదిపై వంతెన నిర్మాణం పూర్తి చేసి ఈదుపురం, కవిటి, సోంపేట రోడ్డు అభివృద్ధి చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి కావడం వల్ల ఇచ్ఛాపురం నుంచి కవిటి, కవిటి నుంచి ఇచ్ఛాపురం రావడానికి దాదాపు 10 కిలోమీటర్లు దూరం తగ్గడం ఉపయోగకరంగా మారింది. అదేవిధంగా మండలంలో శివారు ప్రాంతమైన బొడ్డపడకి సరైన రహదారి ఉండేది కాదు. ఈ గ్రామానికి వెళ్లాలంటే బాహుదా నది దాటాల్సిందే. ఎన్నికల సమయంలో, వరదలు వచ్చినప్పుడు ఈ గ్రామం జలదిగ్బంధంలో ఉండేది. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ వంతెన నిర్మాణం కోసం ప్రయత్నాలు చేసినా సగంలో నిలిచిపోయింది అశోక్ మాత్రం పట్టువదలని విక్రమార్కుడులా నిలిచిపోయిన వంతెన దగ్గరుండి అన్ని అనుమతులు తీసుకోని బాహుదా నది మీద వంతెన నిర్మాణం చేశారు. వంతెనపై రాకపోకలతో శివారు గ్రామస్తులు ఎంతో ఆనందపడ్డారు. ఇక మహిళలకు ప్రత్యేక కళాశాల లేకపోవడం మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో అరకొర గదుల్లో విద్యా బోధన జరిగేది. బాలికలకు సరైన వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారు. అశోక్ దృష్టి సారించారు. బంగ్లా రోడ్డులోని నిరుప యోగంగా ఉన్న రహదారులు కనిపించారు. సుమారు ఐదెకరాల విస్తీర్ణం కలిగిన స్థలం నిరుపయోగంగా ఉండడంతో అందులో ఎకరా మహిళా కళాశాల కోసం కేటాయించి నూతన భవన నిర్మాణాలు పూర్తి చేశారు. ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలతో విద్యార్థినులు చదువు కుంటున్నారు. అశోక్ చూపించిన చొరవకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రసంశిస్తున్నారు. ఇదే బాటలో మిగిలిన మండలాల్లో గణనీయమైన అభివృద్ధి చేయడం వల్లే ఇక్కడ ప్రజలు వరసగా మూడోసారీ భారీ మెజారిటీతో అఖండ విజయం ఇప్పించారు. దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యరూపం దాల్చుతున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అశోక్ మార్క్ కనిపిస్తుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బాహుదా నదీపై మూడో వంతెనకు అశోక్ శ్రీకారం చుట్టారు. మండలంలోని అరకబద్ర వంతెన కూడా పూర్తి చేశారు. టిడిపి అధికారంలో లేకపోయినా పార్టీ కేడర్ నిత్యం అందుబాటులో ఉంటూ ఏదైనా కష్టమొచ్చినా నేనున్నానని భరోసా కల్పించారు. టిడిపి కేడర్ కూడా చెక్కు చెదరకుండా అశోక్ వెంటే ఉంటూ మళ్లీ గద్దెనెక్కించారు. ఈ సారి బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు అశోక్ రంగం సిద్ధం చేసుకున్నారు. మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించిన అశోక్‌కు ప్రభుత్వ విప్ తోడు కావడంతో ఈసారి ఏమి అభివృద్ధి సాధిస్తారోనని సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



బాలికల కాలేజీ శిలాఫలకం

# సాగునీరు సవ్యంగా సాగేలా

- ఇరిగేషన్‌పై ప్రత్యేక దృష్టి
- రూ.63 లక్షలతో పనులు ప్రారంభం
- పూర్తయితే ఆయకట్టు రైతులకు ఆనందం


ఊర చెరువు మరమ్మతులకు భూమి పూజ (ఫైల్)

**ప్రజాశక్తి- కవిటి**

గతకొద్ది కాలంగా నియోజకవర్గ పరిధిలో వంశధార - బాహుద నదుల అనుసంధానం చర్చ జోరుగా సాగుతోంది. దీనికోసం వంశధార సాధన కమిటీ పేరుతో మేధావులు, కర్షక మిత్రులు ప్రభుత్వానికి తమ విన్నపాలు తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్య, వంశధార, బాహుద నదుల అనుసంధానం ఆవశ్యకత వివరిస్తున్నారు. అయితే పరుగెత్తి పాలు తాగడం కంటే నిలబడి నీరు తాగడమే ఉత్తమం అన్న సూక్తిలా స్థానిక ఎమ్మెల్యే అశోక్ ముందుగా మైనర్ ఇరిగేషన్ పనులపై దృష్టి సారిస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. అందులో భాగంగానే 2027 నాటికి సాగునీరు సవ్యంగా సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసు కుంటున్నారు. ఎన్నో దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన సాగరాలు, కాలువలు, చెరువులు, గ్రోయిన్లు పక్కాగా శుభ్రం చేస్తున్నారు. అందులో మరీ ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది కేవలం కాలువల్లో పూడికలు తీసి వేసే కార్యక్రమం చేపట్టి పూర్తి స్థాయిలో వర్షాలు కురిస్తే కాలువలు కళకళలాడేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

### సోంపేట మండలంలో

సోంపేట మండలంలో వంశధార నదిపై తురక శాసనం వద్ద ఉన్న బారువ గ్రోయిన్ పూర్తిగా ధ్వంసమైంది. దీంతో తన ఆలోచనలకు కార్యరూపం ఇచ్చిన ఎమ్మెల్యే అశోక్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది దీని పున:నిర్మాణానికి రూ.27 లక్షలు కేటాయించి భూమి పూజ చేశారు. ఈ గ్రోయిన్ వినియోగంలోకి వస్తే సుమారు 600 నుంచి 1500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. దీంతో సోంపేట మండలంలో కొంతవరకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందనేది ఆయన ఆలోచన.

### ఇచ్ఛాపురం మండలంలో

ఇక ఇచ్ఛాపురం ఇన్నిసుపేట సమీపంలోని పద్మపురం చెరువు బాగుకోసం మరో రూ.28 లక్షలు నీటిపారుదల శాఖ ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఎన్నోఏళ్ల నుంచి నిర్లక్ష్యానికి గురైన ఈ చెరువు మరమ్మతులకు ఎమ్మెల్యే మొదటి ఏడాదిలోనే భూమి పూజ చేశారు. ఇది వినియోగంలోకి వస్తే సమీపంలోని రైతులకు సాగునీటి కరువు తీరుతుంది. దీంతో వారికి కొంత ఉపశమనం లభిస్తుంది.

### కవిటి మండలంలో

మరోవైపు కవిటి మండలంలోని కరాపాడు గ్రామానికి సమీపంలోని ఊర చెరువు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అశోక్ సిద్ధమయ్యారు. దీనికోసం ఎనిమిది లక్షల నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు. తక్కువ మొత్తంతో జరుగుతున్న ఈ పనులు పూర్తయితే సుమారు 300 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం పుష్కలంగా కనిపిస్తోంది. దీంతో మెట్ట ప్రాంతాల్లో రైతులకు కొంతమేర సాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

మొత్తంగా చిన్నచిన్నగా ప్రారంభమయ్యే తన ప్రయాణం భవిష్యత్‌కు బాటలు వేస్తుందని, ఈ చిన్ని చిన్ని ప్రయాణాలే రేపు వంశ'ధారాళంగా' ప్రవహించేలా చేస్తుందని ఆయన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# మండల అభివృద్ధిపై విప్ దృష్టి


గంగాసాగరం రిజర్వాయరు

- రూ.10.54 లక్షలతో గంగాసాగరం అభివృద్ధి పనులు
- రూ.10 కోట్లతో రోడ్ల నిర్మాణాలు

**ప్రజాశక్తి - కంచిలి**

నియోజకవర్గంలోని కంచిలి మండలంలో అభివృద్ధికి ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టిసారించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా మండలంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృ ప్రతిపాదనలు సిద్ధం చేసి, నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెపండగ పేరిట మండలంలోని గ్రామీణ రహదారుల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మొదటి విడతలో మండలంలోని 31 పంచాయతీల్లో 141 రోడ్ల నిర్మాణానికి రూ.ఐదు కోట్లు విడుదల చేశారు.

రెండో దశలో 9 ప్రధాన రహదారుల నిర్మాణానికి రూ.4.45 కోట్లు విడుదల చేసి పనులు చేపట్టారు. గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణానికి రూ.20 లక్షలకు పైగా నిధులు వెచ్చించారు. ఇవే కాక సామాజిక భవనాల నిర్మాణం, శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. రాజకీయాలకతీతంగా అర్హులైన అందరికీ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు మంజూరుకు కృషి చేశారు. వివిధ కార్యక్రమాల పేరిట ప్రజల వద్దకే వెళ్తూ... సమస్యలు అడిగి తెలుసు కున్నామన్నారు.

### నియోజకవర్గానికి ఆధారం గంగాసాగరం

నియోజకవర్గంలోని అతిపెద్ద సాగునీటి వనరైన గంగాసాగరం అభివృద్ధికి ఇటీవల రూ.10.54 లక్షల నిధులు మంజూరు చేశారు. మండలంలోని జలంత్రకోట, నువ్వాగడ పరిధిలో గల నూట యాభై ఎనిమిది ఎకరాల విస్తీర్ణం గల గంగాసాగరం అభివృద్ధికి గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిధులు వెచ్చించి రిజర్వాయరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నమని గుర్తు చేశారు. తర్వాత కాలంలో వైసిపి ప్రభుత్వం రావడంతో గంగాసాగరం పనులు నిలిచి పోయాయన్నారు.

దీంతో సుమారు రెండు వేల ఆయకట్టు ఉన్న గంగాసాగర ఆధారిత రైతులంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మరలా ప్రతిపాదనలు సిద్ధం చేసి గంగాసాగరం ప్రధాన కాలువలకు షట్టర్లను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించారు. త్వరలోనే ప్రధాన కాలువలకు షట్టర్లు ఏర్పాటు చేసి వరద నీటిని ఒడిసిపట్టి సాగునీరు అందించనున్నారు. గంగాసాగరంతో పాటు కంచిలి మండలంలోని ప్రధాన సాగునీటి వనరులైన ముకుంద సాగరం, గోవింద సాగరం, సుంకిలి సాగరాల అభివృద్ధికి సైతం చర్యలు తీసుకుంటున్నారు.



















# ఆయన బలమైన భరోసా



ముందుగా ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి, ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన మా ప్రియతమ ఎమ్మెల్యేకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. టిడిపి ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే అశోక్ నాన్న బెందాళం ప్రకాష్‌తో కలిసి నా ప్రయాణం సాగుతోంది. ఆయనతో ఉండడంతో అప్పటి దేశ ప్రధాని వాజీపేయిని కలసే అరుదైన అవకాశం నాకు కలిగింది. ఆ తరువాత అశోక్ రూపంలో మాకు బలమైన భరోసా దొరికింది. ఆయన రాజకీయ ఆరంగేట్రంలో నా పాత్ర ఉండడం నాకు దక్కిన గౌరవం. అప్పట్లో సాయిరాజ్ తప్పుకోవడం, మిగతా నాయకులు ఎవరెవరి పేర్లనో సూచించడం నేను దగ్గరి నుంచి గమనించాను. శ్రీకాకుళం జిల్లాలోనే ప్రకాష్ కుటుంబానికి ఒక ప్రత్యేక గౌరవం ఉంది. అది మనం నిలుపుకుని ప్రజలకు అండగా నిలవాలని విప్, అప్పట్లో డాక్టర్ అయిన అశోక్‌ను కోరడం, ఎంతో ఆలోచించిన తర్వాత అందరి కోరిక అదే కావడంతో అశోక్ రాజకీయ ఆరంగేట్రం చేశారు. ఆ తరువాత దినదిన ప్రవర్ధమానమై ఆయన రాజకీయ ప్రస్థానం ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకోవడం, స్వయం కృషితో ఈరోజు ఇంతటి అభిమానం సంపాదించుకోవడం, అందులో నా భాగస్వామ్యం ఉండడం మరిచిపోలేని అనుభూతి.

**- సీపాన వెంకటరమణ, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్, భైరిపురం, కవిటి**



# అశోక్ వ్యక్తిత్వమే దగ్గర చేసింది

రాజకీయ నాయకుడఅని, ప్రభుత్వ విప్ అని గర్వానికి పోకుండా సామాన్య ప్రజల్లో సామాన్యుడుగా కలిసిపోతున్న అశోక్ వ్యక్తిత్వమే ఆయన ప్రజలకు మరింత చేరువ చేసింది. ఎవరైనా సరే తమ సమస్యను నేరుగా ఆయనతో చెప్పుకునే వెసులుబాటు కల్పించడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రజల ఆదరాభిమానాలతో ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాం

**- రామ్‌బుడ్డి గణపతి, జాగృతి అధ్యక్షుడు, కొర్లాం**














జననేత అశోక్‌బాబుకు
జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అనతికాలంలోనే అందరిచే మన్ననలు పొందిన జననేత, రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
వజ్జ రంగారావు
తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, కవిటి


నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందరిచే మన్ననలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
బెల్లాన శ్రీకాంత్, కర్రి గోవిందరెడ్డి,
దూసి మధుసూదనరావు, చిత్రాడ శేఖర్
తెలుగుదేశం పార్టీ నాయకులు, సోంపేట.


జననేత అశోక్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందరిచే మన్ననలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
జీన ఆనందరావు
పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సోంపేట
జీన ఈశ్వరరావు
మాజీ ఉప సర్పంచ్, మోడల్ స్కూల్ చైర్మన్, సోంపేట


జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA sir
ఉద్దానం ముద్దుబిడ్డ మన యువనేత రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
డాక్టర్ బెందాళం అశోక్ గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
రత్నాల కాశీవిశ్వనాథ చౌదరి
రత్నాల మురళి
రత్నాల శ్రీనివాసరావు
సొండికుల సంక్షేమ సంఘం-ఇచ్ఛాపురం నియోజకవర్గం


జననేత అశోక్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందరిచే మన్ననలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
డా॥ బెందాళం అశోక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
సిపాని వెంకటరమణ
AMC మాజీ వైస్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు బైరిపురం, కవిటి మండలం.
పుల్లట రాజు
ITDP రాష్ట్ర కార్యదర్శి బైరిపురం, కవిటి మండలం.


జననేత అశోక్‌బాబుకు
జన్మదిన శుభాకాంక్షలు
ప్రజానాయకులు, ప్రజాసేవాతత్పరులు, నిరాడంబరులు, మన అందరి శ్రేయోభిలాషి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
శ్రేయోభిలాషి
6-WS, సోంపేట


జన్మదిన శుభాకాంక్షలు
ప్రజానాయకులు, ప్రజాసేవాతత్పరులు, నిరాడంబరులు, మన అందరి శ్రేయోభిలాషి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
ఎల్.పద్మనాభం
మండల అధ్యక్షులు
బి.కామేశ్వరరావు
మండల కార్యదర్శి
దక్కత డిల్లీరావు
మాజీ ఎం.పి.పి
దక్కత ఏకాంబరి దేవి
మాజీ ఎం.పి.పి
సాడి సహదేవ రెడ్డి
మాజీ ఎ.ఎం.సి చైర్మన్
ఎం. సూర్యానారాయరెడ్డి
టి.డి.పి సీనియర్ నేత
డి. సూర్యానారాయరెడ్డి
టి.డి.పి సీనియర్ నేత
దక్కత శ్రీను
మాజీ మండల పార్టీ అధ్యక్షులు
పెద్దిన బాబ్జీ
పి.ఎ.సి.యస్ అధ్యక్షులు
గెన్ని బాలరాజు
పి.ఎ.సి.యస్ డైరెక్టర్
దక్కత రామారావు
మాజీ సర్పంచ్
కాళ్ల గోపి
ఎం.పి.టి.సి సభ్యులు
పరుశురాం
టి.డి.పి నేత
దున్న లోకేష్
మాజీ సర్పంచ్
లోహిదాస్
సర్పంచ్ ప్రతినిధి
ప్రకాశ్ నాయక్
మాజీ సర్పంచ్
పెద్దిన దుర్యోధన
టి.డి.పి నేత
కూన అన్నపూర్ణ
మండల మహిళా అధ్యక్షురాలు
ఆసీ మాధవరావు
సర్పంచ్ ప్రతినిధి
చంద్రశేఖర్
మాజీ ఎం.పి.టి.సి
ఇచ్ఛాపురం
మండల టీడీపీ
రథసారథులు


జన్మదిన శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరిచే మన్ననలు పొందిన రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
డా॥ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA sir
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
బొడ్డు రాజేశ్వరి అప్పారావు
సర్పంచ్ బురగాం పంచాయతీ, కంచిలి మండలం.


జన్మదిన శుభాకాంక్షలు
విద్యావంతులు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకులు, ఉద్దానం ముద్దుబిడ్డ మన యువనేత రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
దూపాన సూర్యనారాణ రెడ్డి
సీనియర్ టి.డి.పి. నాయకులు
బిర్లంగి గ్రామ పంచాయితీ, ఇచ్ఛాపురం మండలం


జన్మదిన శుభాకాంక్షలు
నిరాడంబరులు, కార్యదీక్షాపరులు, సేవాతత్పరులు, విద్యావంతులు రాష్ట్ర విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే
డా॥ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
శ్రీనివాస్ రౌళో (రంగ)
ZRUCC Member ఈస్టు కోస్టు రైల్వే (E.Co Railway),
జాడిపూడి ఆర్.యస్, బెలగాం, కవిటి మండలం.


జననేత జన్మదిన శుభాకాంక్షలు
ఉద్దానం ముద్దుబిడ్డ ఇచ్ఛాపురం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA sir
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
ప్రొ॥ సి.హెచ్. జానకి ధర్మారావు
మాజీ ఎం.పి.టీ.సి, పాలవలస, సోంపేట మండలం.
ధర్మా బోర్ వెల్
శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ రివైండింగ్ వర్క్స్
మెయిన్ రోడ్, కొర్లాం.


జన్మదిన
శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, పేదల పెన్నిధి, ప్రజా నాయకులు, ప్రజా సేవా తత్పరులు రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
గౌ॥ డా॥ శ్రీ బెందాళం అశోక్ గారు
రాష్ట్ర ప్రభుత్వ విప్,
శాసన సభ్యులు ఇచ్ఛాపురం.
HAPPY BIRTHDAY MLA sir
బెందాళం మదన్ మోహన్
టి.డి.పి నాయకులు, పలాసపురం పంచాయితీ,
సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా.

# బెంతు ఒరియాల సమస్య పరిష్కారం దిశగా...

- గుర్తింపు లేకపోవడం విచారకరం
- సమస్య పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్యే బెందాళం అశోక్

ప్రజాశక్తి- కవిటి

ఈ ప్రపంచంలో ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు ఉంది. కానీ ఎటువంటి గుర్తింపు లేకపోవడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం. అయితే యాదృచ్ఛికంగా ఆ సమస్య నా నియోజకవర్గంలో ఉండడం విచారించదగ్గ విషయమని బెంతు ఒరియాల సమస్య కోసం చెబుతున్నారు ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్. 2014 నుంచి 2025 వరకూ బెంతు ఒరియాల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్టు ఆయనే తెలిపారు. నియోజకవర్గంలో కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో ఉన్న బెంతు ఒరియాల కుల ధ్రువీకరణ పత్రాల కోసం సుమారు 600 రోజులుగా దీక్షలు చేయడం వారి సమస్యకు అద్దం పడుతోందని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు. ఇంత చేస్తున్నా కనీసం వారు కోరిన ధ్రువీకరణ పత్రం ఇవ్వలేమన్నప్పుడు ఎందుకు ఇవ్వలేరో ఆ విషయమైనా అధికారులు చెప్పాలని ప్రస్తుతం అదికూడా జరగడం లేదని ఆయన అంటున్నారు. వారు కోరిన కుల ధ్రువీకరణ పత్రం లేకపోతే వారికి ఏ విధమైన ధ్రువీకరణ పత్రం మంజూరు చేసే అవకాశం ఉందో కనీసం అదైనా చెప్పాలని ఆయన కోరుతున్నారు. దీని కోసం ఇప్పటికే అనేకసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడం జరిగిందని, ఉచిత గ్యాస్ సిలిండర్ల ప్రారంభోత్సవ సభలో కూడా బెంతు ఒరియాలదే ప్రధాన సమస్యగా ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. మరోవైపు బెంతు ఒరియాల ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం ఉన్నతాధికారులతో ఇప్పటికే మాట్లాడం జరిగిందని, ఈ ఏడాది నుంచి వారికి ఫీజు రియంబర్స్ మెంట్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

**అసెంబ్లీలో గళం**

ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రాలు లేక ఎంతోమంది బెంతు ఒరియా విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాలు కోల్పోతున్నారని, ప్రభుత్వ కొలువుల్లో అవకాశాలు చేజార్చుకుంటున్నారని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే అశోక్ ప్రస్తావించడం జరిగింది. దీనిపై పిటిషన్ కమిటీకి ఇప్పటికే ఒక నివేదిక ఇచ్చినట్లు కూడా ఆయన చెబుతున్నారు. దీనిపై చర్చ జరుగుతోందని, విద్యార్థుల భవిష్యత్‌కు ఇబ్బంది లేకుండా ఉన్నత చదువుల్లో వారికి ప్రవేశం కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, దానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు. ఈ 11 ఏళ్ల ప్రయాణంలో బెంతు ఒరియాల సమస్య పరిష్కారానికి తానుచేస్తున్న కృషి వారిలో చాలామందికి తెలుసని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు. ముఖ్యంగా తమ సమస్య పరిష్కారానికి బెంతు ఒరియా యువత పోరాడుతున్న తీరు హర్షణీయమని ఎమ్మెల్యే అశోక్ అభినందించారు. మరో తరం తమలా కాకూడదని వారు చేస్తున్న ప్రయత్నానికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇస్తున్నారు. ఏది ఏమైనా బెంతు ఒరియాల సమస్యకు పరిష్కారం చూపించాలని, దాని కోసం తాను ఎంతవరకైనా వెళ్తానని ఎమ్మెల్యే అశోక్ స్పష్టం చేస్తున్నారు.


ఎమ్మెల్యే అశోక్‌ను సత్కరిస్తున్న బెంతు ఒరియాలు (ఫైల్)

## నిస్వార్థ సేవకులు



ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2012లో చంద్రబాబు నాయుడుతో నిర్వహించే సమావేశానికి ప్రస్తుత ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌తో నేను వెళ్లాను. అప్పటి నుంచి నేను ఆయనను గమనిస్తున్నా. కచ్చితంగా అతనో పెద్ద నాయకుడు అవుతాడని, తమకు మంచి నేత వస్తాడని సహచరులకు ఆరోజే చెప్పాను. ఒక జమిందారీ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ ఎటువంటి భేషజాలు, బేధాభిప్రాయాలు లేకుండా నలుగురితో కలిసిపోవడం, తమకు ఈ సమస్య ఉందంటూ ఎవరు ఏ సమయంలో తన ఇంటి తలుపు తట్టినా వారిని ఆదరించి అక్కున చేర్చుకునే నైజం. ఈరోజు ఆయనకి ఎంత అభిమాన సమూహాన్ని సంపాదించి పెట్టింది. 30 ఏళ్లు టిడిపితో ఉన్నా ఆయన వచ్చిన తరువాతనే పార్టీతో నాకు మరింత అనుబంధం పెరిగింది. ఆయనలో నాయకత్వ లక్షణాలు అమోఘం. ఇక ఎటువంటి పట్టింపులు లేకుండా తన, పర భేదం చూపించకుండా ప్రజలతో ఆయన మెలిగే తీరు హర్షణీయం. భవిష్యత్‌లో మరింత ఉన్నత పదవులు అలంకరించడం ఖాయం.

**- బార్ల చినబాబు,**
**కళింగ కార్పొరేషన్ డైరెక్టర్, బల్లిపుట్టుగ, కవిటి మండలం**

## ఆలోచనలకు ప్రతిరూపంగా అభివృద్ధి



మా కళ్ల ముందే పెరిగిన బిడ్డ నేడు నాయకుడై మాకు నడిపిస్తున్నాడు. ఎంతో ఆనందంగా ఉంది. నియోజకవర్గంలో గతానికి ఇప్పటికీ తేడా పోల్చుకుంటే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆయన ఆలోచనలకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. ప్రజలు కూడా ఆయన పనితీరు మెచ్చి ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. భవిష్యత్‌లో కూడా ఆయన ఇదే ప్రస్థానం కొనసాగించి మరింత ఉన్నత పదవులు అలంకరిస్తారని నా ప్రగాఢ విశ్వాసం.

**- పొందల కృష్ణారావు,**
**టిడిపి మండల అధ్యక్షుడు, కవిటి**

## మా కుటుంబసభ్యులుగా భావిస్తాం



టిడిపి నాయకులతో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ ఒక నాయకుడిగా కంటే కుటుంబ సభ్యుడిగానే ప్రభుత్వ అశోక్‌ను అందరమూ భావిస్తాం. చిన్నా, పెద్ద తేడా లేకుండా అంత మందిని ఆదరించే ఆయన సహదయం ఇంతటి ప్రజాభిమానానికి కారణమైనది. పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు అండగా, అభిమానులకు అభిమానధనుడుగా, నియోజకవర్గ ప్రజలకు ఆప్తుడిగా నియోజకవర్గంలో ఆయన స్థానం చిరస్మరణీయం. అదే సమయంలో మొదటి నుంచి పార్టీనే నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పించడంలో ఆయన ఎన్నడూ వెనుకడుగు వేయరు. ముఖ్యంగా ఒక హోదా అనేది పాటించకుండా ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు విరామం ఎరుగని శ్రామికునిలా పనిచేస్తున్న ఒకేఒక్క అశోక్. భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మా ఆశ, ఆకాంక్ష.

**- బి.మణిచంద్ర ప్రకాష్, ఇచ్ఛాపురం ఎఎంసి చైర్మన్**

## అందరికీ సమ ప్రాధాన్యత



పార్టీలో సీనియర్లు, జూనియర్లని కాకుండా పనిచేసే ప్రతి ఒక్కరికీ సమ ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ విప్ అశోక్‌లోని ప్రత్యేకత. అందరికీ ఒకేలా గుర్తింపు లభించడం ఆయనకే చెల్లింది. ఆయన మార్గదర్శకంలో పార్టీ అభివృద్ధికి సేవ చేస్తున్నారు. ఆయన ఎలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మండల ప్రజల తరపున ఆకాంక్షిస్తున్న.

**- మద్దు కుమార్,**
**టిడిపి మండల అధ్యక్షులు, సోంపేట**

## అశోక్ నాయకత్వంలో పనిచేయడం గర్వకారణం



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ అశోక్ నాయకత్వంలో పనిచేయడం గర్వకారణంగా భావిస్తున్నాం. ప్రజా సమస్యల తెలుసుకొనేందుకు అహర్నిశలు శ్రమించడమే కాకుండా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టే ఆయన గుణమే ప్రజలను దగ్గర చేసింది. కార్యకర్తలను, నాయకులను ఒకే తాటిపైకి తీసుకువచ్చి తరతమ బేధాలు లేకుండా పార్టీని ముందుకు నడిపిస్తున్న ఆయన నాయకత్వం అభినందనీయం.

**- మద్దిల నాగేశ్వరరావు,**
**టిడిపి మండల మాజీ అధ్యక్షులు మాకన్నపురం, సోంపేట**

## ప్రజాభిమానాన్ని నిలుపుకున్నారు



అభిమానించే ప్రజల మద్దతును సుదీర్ఘకాలం నిలుపుకోగలగడం విప్ అశోక్ గొప్పతనం. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ కించిత్ గర్వం కూడా లేకుండా, ఇప్పటికీ ఒకేలా ఉండగలగడం ఆయన వ్యక్తిత్వాన్ని చాటుతుంది. ప్రజలందరితో మామూలు వ్యక్తిగా కలిసిపోయి ముందుకు సాగడం ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం. తండ్రి నీడలో రాజకీయాలకు వచ్చిన తనకంటూ ప్రత్యేక వరవడిని సృష్టించుకున్న వ్యక్తి అశోక్.

**- షావుకారి దివాకరరావు,**
**సీనియర్ టిడిపి నాయకులు, మామిడిపల్లి, సోంపేట**

## మున్సిపాలిటీలో టిడిపి జెండా ఎగురవేస్తాం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం



ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో ఈసారి టిడిపి జెండా ఎగురు వేయాలన్న గట్టి పట్టుదలతో టిడిపి నాయకులు ఉత్సహంగా ఉన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండా లక్ష్యంగా పార్టీ క్యాడర్ గట్టి పట్టుదలతో ఉన్నారని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ మున్సిపాలిటీలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఒక ప్రణాళిక బద్ధంగా అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారంపై దృష్టి సారిస్తూ, ప్రజలకు ఏమి అవసరమో తెలుసుకొని ముందుకు వెళున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మూడు మండలాలతో పాటు మున్సిపాలిటీలో టిడిపికి బహారీ మెజారిటీ వస్తున్నా మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం వెనుకబడానికి గల కారణాలపై సమగ్రంగా చర్చలు జరిపి, వచ్చిన ఏ అవకాశం విడిచిపెట్టకుండా పార్టీని మరింత బలోపేతం చేయడానికీ ప్రభుత్వ విప్ ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా పట్టణ పార్టీలో ప్రక్షాళన చేపట్టి కష్టపడ్డ కార్యకర్తకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ నేనున్నానని భరోసా కల్పించే నాయకుడు ఎమ్మెల్యే బెందాలం అశోక్. ఇప్పటి రాజకీయ పరిస్థితిలో సామాన్య కార్యకర్తలకు గౌరవించే నాయకుడు ఉండడం చాలా అరుదని, మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే నుంచి విప్ స్థాయికి వెళ్లినా కార్యకర్తకు కష్టమని ఆయన గుమ్మం తడితే తక్షణమే స్పందించే మనస్తత్వం అశోక్‌దని, అందుకే పార్టీలకు అతీతంగా అందరూ గౌరవిస్తారు.

**- పత్రి తవిటయ్య,**
**టిడిపి పట్టణ అధ్యక్షులు**



## స్నేహబంధం తోడుగా...

చిన్నప్పటి నుంచి ఆయనతో నాకు ఉన్న స్నేహం నన్ను టిడిపి వైపు అడుగులు వేసేలా చేశాయి. అశోక్ నాన్న ప్రకాశంతో నా రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఆ తరువాత అశోక్ రాజకీయ రంగప్రవేశం చేయడంతో ఆయనకు తోడుగా మేము సాగడం ఇప్పటివరకు జరుగుతోంది. ముఖ్యంగా ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండడం, ప్రతి వ్యక్తి ఆలోచన, అనుభవాలు పరిగణలోకి తీసుకుని వారికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించడం ఎమ్మెల్యే లక్షణం. పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు ఏ సమస్యపైన తన వద్దకు వచ్చినా వారి సమస్య పరిష్కారానికి కృషి చేయడమే ఆయన విజయ రహస్యం. ఇక ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభిమానులను సంపాదించుకున్న నాయకుడు మా స్నేహితుడు కావడం నాకు సంతోషం, గర్వకారణం.

**- బెందాళం రమేష్,**
**జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు, కవిటి**

## ప్రజాభిమానం పొందిన నేత

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మూడు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రజల ఆదరాభిమానాలను పొందిన వ్యక్తిగా అశోక్ నిలిచారు. ప్రజలందరి చేత శభాష్ అనిపించుకుంటూ ముందుకు సాగుతున్న ఆయన ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ప్రజలందరి తరపున ఆకాంక్షిస్తున్నాం. అన్ని తరగతుల ప్రజల మద్దతు, అభిమానం పొందడం ఆయనకే సాధ్యం.

**- సూరాడ చంద్రమోహన్,**
**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,**
**ఎకువూరు, సోంపేట**



## పర్యాటకానికి కొత్త సొబగులు

ప్రజాశక్తి- కవిటి

మండలానికి ఆనుకుని ఉన్న సుందర సముద్ర తీరానికి ప్రభుత్వం మరింత సొబగులు అద్దే ప్రయత్నం చేస్తోంది. తద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగి ఈ రంగానికి మరింత ప్రాధాన్యత చేకూర్చేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మొదటి ప్రాధాన్యతగా నేరుగా సముద్ర తీరానికి చేరుకునేలా పూర్తిస్థాయి పక్కా రహదారుల నిర్మాణం చేపడుతోంది. మండలంలోని నెలవంక నుంచి సముద్ర తీరానికి కలుపుతూ కిలో మీటరు రహదారి, పుక్కళ్లపాలెం నుంచి తీరానికి చేరేలా రెండు రహదారులు, పెద్దకర్రివానిపాలెం నుంచి తీరాన్ని చేరేలా ఓ రహదారి నిర్మాణం శరవేగంగా పనులు సాగుతున్నాయి. దీని కోసం ప్రభుత్వం రూ.1.72 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులు పూర్తయితే మండలంలోని సముద్ర తీరానికి పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా రన్నింగ్, జాగింగ్ చేసే యువకులకు, మార్నింగ్ వాకింగ్ చేసే వాళ్లకు తీరం తోరణమవుతుంది. మరోవైపు తీరంలో దశల వారీగా పర్యాటక సొబగులు కల్పించేందుకు ప్రభుత్వ విప్ అశోక్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తద్వారా పర్యాటకులను ఆకర్షించి ఉద్యానం ప్రాంతానికి పర్యాటక ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇటువంటి బృహత్ కార్యక్రమం మండలంలో శరవేగంగా అమలు చేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్‌కు స్థానికులతో పాటు తీర ప్రాంత వాసులు కృతజ్ఞతలు చెబుతున్నారు. తమ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందితే అంతకుమించి తమకేంకావాలని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే అటవీశాఖ తీరుతో ఎమ్మెల్యే ఆలోచనలకు కొంత ఆటంకం కలుగుతోంది. పుక్కళ్లపాలెం, పి.కె.పాలెం తీర ప్రాంతానికి వేస్తున్న రహదారి మార్గం తమకు చెందదని అటవీశాఖ అడ్డుచెబుతోంది. దీంతో శరవేగంగా పనులు చేసేందుకు తెచ్చిన సామగ్రి నేడు చెదలు పడుతోంది. పుక్కళ్లపాలెం, పి.కె.పాలెం తీర ప్రాంత పరిధిలో ఇప్పటికే పూర్త కావాల్సిన పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. దీనిపై విప్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తే తీరం కొత్త సొబగులు అద్దుకోవడంలో ఆలస్యం ఉండదు.


నెలవంక తీరానికి వేసిన రోడ్డు

ప్రజాశక్తి

# విప్ బెందాళం అశోక్ దృశ్యమాలిక































# కార్యకర్తలకు అండగా...

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తకు అండగా నిలుస్తూ నేనున్నానని భరోసా కల్పించే నాయకుడు ఎమ్మెల్యే బెందాలం అశోక్. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా మాట్లాడుతూ వరసగా మూడుసార్లు గెలిచినా ఇసుమంత గర్వం, అహంకారం లేకపోవడం అశోక్‌కే చెందిందని, ఒక్కసారి గెలిస్తే పట్టుకోలేని నాయకులు ఉన్న రోజుల్లో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్ మాత్రం మొదట సారిగా గెలిచినప్పుడు ఎలా ఉన్నారో అదే విధంగా మూడుసార్లు గెలిచినా, స్థాయి పెరిగి ప్రభుత్వ విప్ వచ్చినా అదే ఆదరణ, ఆప్యాయత కలిగి ఉంటారని ఆయన వ్యక్తిత్వం కోసం కొనియాడారు. గ్రామస్థాయి నుంచి నేరుగా ఎమ్మెల్యేకి కలిసి వారి సమస్య చెప్పుకునే అవకాశం కల్పించే ప్రజా నాయకుడు బెందలం అశోక్ ఒక్కరే. ఒకే వర్గానికి కొమ్ము కాయకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ, వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుంటూ దూసుకు పోతున్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో అవకాశాలు కల్పిస్తూ, ఏ కష్టం వచ్చినా గడప తడితే తక్షణమే స్పందించే నాయకుడు అశోక్ అన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి నాయకుడు ఉండడం నియోజకవర్గం అదృష్టంగా భావిస్తున్నానని, రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరినీ ఆదరిస్తూ ఎవరు పిలిచినా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా హాజరు కావడం అశోక్‌లో ఉన్న గొప్పతనం. అందుకే ఎమ్మెల్యే పనితీరు విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ గౌరవిస్తారు.

**- పద్మనాభం, టిడిపి మండల అధ్యక్షులు**







**'ప్రకాశ్'వంతమైన ఓ కాంతి మీ ఇంట 'జ్యోతి'లా వెలుగొందుతుంటే...**
**'నీలోత్పల' సువాసనల కమలాలు మీ నివాసం సుసంపన్నం చేస్తుంటే...**
**మీ సభ'కీర్తి' అజరామరమై, మీ ఖ్యాతి పదికాలాలు పదిలంగా నిలవాలని...**
**అహింసతో ఆనాటి అశోకుడు సువిలాసాల సామ్రాజ్యాన్ని పాలించినట్లు...**
**ఆత్మీయత - అనుబంధాలతో ఈనాటి అశోకుడు ప్రజల హృదయాల్లో సంపాదించిన సుస్థిర స్థానం...**
**భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులకు అలంకారమై...**
**మీ రాజకీయ జీవితం బడుగు బలహీనవర్గాల్లో 'ఆశా'జ్యోతిలు వెలిగించాలని ఆకాంక్షిస్తూ...**
**హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలతో...**

- పూడి సత్యనారాయణ, ప్రగడపుట్టుగ

